జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 5 సంచిక 54 | హైదరాబాద్, డిసెంబరు 14 మంగళవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

# రంగనాథ స్వామిని దర్శించుకున్న కేసీఆర్



హైదరాబాద్: ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు తమిళనాడు పర్యటనలో భాగంగా సోమవారం శ్రీరంగంలోని రంగనాథ స్వామిని దర్శించుకున్నారు. సీఎం కేసీఆర్ వెంట ఆయన సతీమణి శోభ, మంత్రి కె. తారక రామారావు, కేటీఆర్ సతీమణి శైలిమ, మనుమడు హిమాన్షు, మనుమరాలు అలేఖ్య,ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు. మంగళవారం ఉదయం తమిళనాడు సీఎం స్టాలిన్‌తో సీఎం కేసీఆర్ భేటీ అవుతారని సమాచారం. స్టాలిన్‌తో భేటీలో తాజా రాజకీయాంశంపై కీలకంగా చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వంపై దిక్కార స్వరం వినిపిస్తున్న కేసీఆర్.. దేశ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీలను ఏకం చేసే పనిలో పడ్డారు. ఈ క్రమంలోనే గత శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ప్రత్యక్ష పోరుకు సిద్ధమయ్యారు సీఎం కేసీఆర్. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం యాసంగిలో బియ్యం సేకరించేది లేదని ప్రకటించడం, వానాకాలంలోనూ లక్ష్యాన్ని స్పష్టంగా వెల్లడించకపోవడం తదితర అంశాలను నిరసిస్తూ టీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభ, రాజ్యసభలో నిరసనలు తెలిపిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత సమావేశాలను బహిష్కరించారు. ఈ నేపథ్యంలో బియ్యం సేకరణ తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వ ధోరణిని ఎండగట్టడంతోపాటు పంటలకు మద్దతు ధరలపై విధాన నిర్ణయాన్ని వెల్లడించేలా ఒత్తిడి తెచ్చేందుకు ఇతర రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగానే ఆయన తమిళనాడు సీఎం స్టాలిన్?తో చెన్నైలో భేటీ కానున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వ్యతిరేక కూటమి పైనా చర్చించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయంగా (మిగతా 2లో..)

## తన కలల ప్రాజెక్టు కాశీ విశ్వనాథ్ ...

# కారిడార్‌ను ప్రారంభించిన మోడీ

## కార్మికులపై ప్రధాని పూల వర్షం..



కాశీ ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోడీ తన కలల ప్రాజెక్టు.. వారణాసిలోని కాశీ విశ్వనాథ్ కారిడార్‌ను సోమవారం ప్రారంభించారు. మంత్రోచ్చారణలతో ఆలయంలో ప్రార్థనలు చేసిన మోడీ, ఆలయ నిర్మాణంలో పాల్గొన్న కార్మికులతో కలిసి భోజనం చేశారు. ప్రాజెక్టులో పనిచేస్తున్న కూలీలను పూలవర్షం కురిపించి సన్మానించి వారితో మెట్లపై కూర్చొని కలిసి ఫొటోలు దిగారు. అనంతరం ప్రధాని మోడీ ఇక్కడ మత పెద్దలతో సంభాషించారు. మధ్యాహ్నం 1.37 నుంచి 1.57 గంటల వరకు 20 నిమిషాల పాటు రేవతీ నక్షత్రం శుభ ముహూర్తంలో కాశీ విశ్వనాథ్ కారిడార్‌ను ప్రధాని ప్రారంభించారు. బాబా విశ్వనాథ్‌కు నమస్కారం చేస్తూ మోడీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. మోడీ తన ప్రసంగంలో ఏమన్నారంటే.. "నా ప్రియమైన కాశీ నివాసులు, దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు ఈ సందర్భాన్ని చూస్తున్నారు. మనం బాబా విశ్వనాథుని పాదాల చెంతనే పుట్టాము. అన్నపూర్ణ తల్లి పాదాలను పదే పదే పూజిస్తారు. ప్రస్తుతం నేను బాబా, కొత్వాల్ నగరంతో పాటు కాలభైరవ్జీని దర్శనం చేసుకుని వస్తున్నాను. దేశప్రజలకు ఆయన దీవెనలు తెస్తున్నాను. కాశీలో ఏదైనా ప్రత్యేకత ఉంటే, ఏదైనా కొత్తది ఉంటే, ముందుగా వారిని అడగాలి. నేను కూడా కాశీలోని కొత్వాల్ పాదాలకు నమస్కరిస్తాను." అంటూ భోజ్‌పురిలో ప్రధాని మాట్లాడారు.'గ్రంధాలలో ఏ శుభకార్యం జరిగినా (మిగతా 2లో..)

# నేడే ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్..

## కేంద్రాల వద్ద మూడెంచల భద్రత..



హైదరాబాద్: తెలంగాణ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ నేడు జరగనుంది. ఈ మేరకు పకడ్బంధీగా బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. 10వ తేదీన నిర్వహించిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం ఆయా జిల్లాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి శశాంక్ గోయల్ తెలిపారు. జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల వరకు పూర్తిస్థాయి ఫలితాలు వెల్లడి అయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని.. శంశాంక్ గోయల్ పేర్కొన్నారు.ఐదు చోట్ల రేపు ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాళ్లల్లో ఆదిలాబాద్‌లో ఆరు, కరీంనగర్‌లో 9, మిగతా చోట్ల ఐదు టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదట 25 చొప్పున కట్టలుగా కట్టి ఆ తర్వాత డీటెయిల్డ్ లెక్కింపు చేపడతారని శశాంక్ గోయల్ తెలిపారు. ముందుగా మొదటి ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారన్నారు. ఏర్పాట్లపై ఇప్పటికే కలెక్టర్లతో వీసీ ద్వారా సమీక్షించినట్లు తెలిపారు. కోవిడ్ (మిగతా 2లో..)

# 21 ఏళ్ల తర్వాత భారత్‌కు అందాల కిరీటం

## మిస్ యూనివర్స్ 2021గా భారతీయ యువతి సంధు..



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి : మిస్ యూనివర్స్ 2021 కిరీటాన్ని భారతీయ యువతి హర్నాజ్ కౌర్ సంధు గెలుపొందారు. దీంతో 21 ఏళ్ల తర్వాత మిస్ యూనివర్స్ కిరీటం గెలుపొందిన భారతీయురాలిగా సంధు రికార్డు నెలకొల్పారు. చివరిసారిగా లారా దత్తా 2000లో మిస్ యూనివర్స్ టైటిల్‌ను గెలుపొందింది. ఇజ్రాయేల్‌లోని (మిగతా 2లో..)



## కామారెడ్డి జిల్లాలో 40 కుటుంబాల కుల బహిష్కరణ

కామారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి:కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గుర్జాల్ తండాకు చెందిన 40 కుటుంబాలు తమను కుల బహిష్కరణ చేశారంటూ కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్ దశరథ్ నాయక్, ఉప సర్పంచ్ జగదీష్, తండా నాయకులు కలిసి 40 మంది కుటుంబాలను బహిష్కరించారని తెలిపారు. తమను గ్రామంలో ఏ కార్యక్రమాలకు పిలవడం లేదన్నారు. 2005లో కూడా ఇలాగే బహిష్కరణ చేస్తే... అప్పటి ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. సర్పంచ్ అనుచరులతో తమకు ప్రాణ భయం ఉందనీ.. వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీని కోరారు గుర్జాల్ తండా గ్రామస్థులు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ లో హైదరాబాద్ ఫస్ట్



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:ప్రతి ఏటా స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ లో హైదరాబాద్ ముందు నిలుస్తోందన్నారు మంత్రి కేటీఆర్.చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే అతిపెద్ద 20 మెగా వాట్స్ ప్లాంట్లను జవహర్ నగర్ లో ప్రారంభించుకున్నామని.. త్వరలోనే మరో 28 మెగావాట్ల ప్లాంట్ ను ప్రారంభించబోతున్నామని చెప్పారు. హైదరాబాద్ సనత్ నగర్ క్రికెట్ స్టేడియంలో జీహెచ్‌ఎంసీ స్వచ్ఛ వాహనాలను సోమవారం ఉదయం ప్రారంభించారు. 250 స్వచ్ఛ ఆటోలను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. గ్రేటర్‌లో ఇంటింటికి తిరిగి చెత్త సేకరణకు స్వచ్ఛ ఆటోలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇప్పటికే నగరంలో చెత్త సేకరణకు 3,150 స్వచ్ఛ టిప్పర్లు అందుబాటులో ఉండగా%ా% మరో 1100 ఆటోలను జీహెచ్‌ఎంసీ తీసుకురానుందన్నారు. గతంలో నగరంలో 3,500 మెట్రిల్ టన్నుల చెత్త సేకరించేవారని..ఇప్పుడు 6,500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నారని చెప్పారు. శానిటేషన్ సిబ్బందికి నగరవాసుల తరపున అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు మంత్రి కేటీఆర్.

# మాజీ సీజేఐ గొగోయ్ కు ప్రివిలేజ్ నోటీస్



ఢిల్లీ : సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ పై తృణమూల్ కాంగ్రెస్ ప్రివిలేజ్ మోషన్ నోటీసు ఇచ్చింది. తనకు నచ్చినప్పుడు పార్లమెంటుకు వెళ్తానన్న ఆయన వ్యాఖ్యలపై టీఎంసీ ఎంపీ మౌసమ్ నూర్ నోటీసు ఇచ్చారు. జస్టిస్ గొగోయ్ వ్యాఖ్యలు రాజ్యసభను ధిక్కరించేలా ఉన్నాయని, సభా గౌరవానికి ఆయన మాటలు భంగం కలిగిస్తున్నాయనిటీఎంసీ అందులో ప్రస్తావించింది. ఆయన కామెంట్లు సభ ప్రత్యేక అధికారాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని అభిప్రాయపడింది. టీఎంసీతో పాటు వివిధ పార్టీలకు చెందిన మరో 10 మంది ఎంపీలు కూడా నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ 9న జస్టిస్ గొగోయ్ ఓ జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో రాజ్యసభకు గొగోయ్ హాజరు కాకపోవడంపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన కోవిడ్ కారణంగా రెండు సమావేశాలకు హాజరు కాలేకపోయానని, సభలో సీటింగ్ ఏర్పాట్లు బాగోలేవని అభిప్రాయపడ్డారు. తనకు నచ్చినప్పుడు, తాను మాట్లాడాల్సిన ముఖ్యమైన అంశాలు ఉన్నాయని భావించినప్పుడే రాజ్యసభకు వెళ్తానని చెప్పారు. తాను ఏ పార్టీ సభ్యుడిని కానని.. (మిగతా 2లో..)

PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com




## మద్యం షాపులను తొలగించాలని హైదరాబాద్‌లో 7వ రోజు నిరాహారదీక్ష

హైదరాబాద్, డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి: హైదరాబాద్ పార్శి గుట్ట అంబేడ్కర్ చౌరస్తాలోఉన్న మద్యం షాపులను తొలగించాలని మహిళా రక్షణ పోరాట సమితి డప్పు సునీత ఆధ్వర్యంలో నిరవధికంగా చేస్తున్న 7వ రోజు నిరాహారదీక్షకు సంఘీభావం తెలియచేస్తున్న తెలంగాణ పొలిటికల్ జెఏసీ చైర్మన్ కోలా జనార్ధన్, ప్రగతి శీలా మహిళా సంఘం అధ్యక్షురాలు సంధ్య, సోషల్ డెమొక్రటిక్ జెఏసీ చైర్మన్ వశపాక నర్సింహా , న్యూ డెమోక్రసి మహిళా నాయకురాలు అనురాధ తదితరులు

## మాజీ సీజేఐ గొగోయ్ కు ప్రివిలేజ్ నోటీస్

(మొదటి పేజీ తరువాయి)

తనకు ఎవరూ విప్ జారీ చేయలేరని అన్నారు. తాను రాజ్యసభ సభ్యుడిగా ఎలాంటి జీతం తీసుకోవడం లేదని, ఏ ట్రైబ్యునల్‌కో ఛైర్మన్ అయ్యుంటే మంచి జీతం, సౌకర్యాలు ఉండేవని అన్నారు. 2020లో రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ గొగోయ్ సభ జరిగిన రోజుల్లో పదో వంతు కూడా హాజరు కాలేదు. దీంతో ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## రంగనాధ స్వామిని దర్శించుకున్న కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

తెలిసింది. అలాగే, మార్చి 28న జరగనున్న యాదాద్రి ఆలయ మహాకుంభ సంప్రోక్షణకు ఆహ్వానిస్తారు. గత లోక్?సభ ఎన్నిక ముందు 2010 మే నెల 13న కేసీఆర్ శ్రీరంగం వెళ్లి ఆ తర్వాత అప్పటి డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్?తో భేటీ అయ్యారు. అప్పట్లో ఫెడరల్ ఫ్రంట్ గురించి చర్చించారు.

## నేడే ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్..

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. కౌంటింగ్ ఏజెంట్లు రెండు డోసుల వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ లేదా ఆర్టీపీసీఆర్ పరీక్ష ఫలితం రిపోర్ట్ చూపాలని పేర్కొన్నారు. ఫలితం అనంతరం ఎలాంటి ర్యాలీలకు అనుమతి లేదన్నారు. గెలిచిన అభ్యర్థితో పాటు ఇద్దరు మాత్రమే ధ్రువీకరణ పత్రం తీసుకునేందుకు అనుమతించనున్నట్లు పేర్కొన్నారు.స్థానిక సంస్థల కోటాలో కరీంనగర్ జిల్లాలో రెండు స్థానాలకు, ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో ఒక్కో స్థానానికి 10న పోలింగ్ నిర్వహించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడెంచల భద్రతను ఏర్పాటుచేశారు. కాగా.. కరీంనగర్‌లోని రెండు స్థానాల ఫలితంపై ఉత్కంఠ నెలకొంది. టీఆర్ఎస్ రెబల్‌గా బరిలోకి రవీందర్ దిగడంతో ఫలితంపై ఉత్కంఠ నెలకొంది. దీంతోపాటు మెదక్, ఖమ్మంలో కాంగ్రెస్–టీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య పోటీ ఉంది. కాగా.. ఒక్కొక్క స్థానానికి నాలుగు టేబుల్స్, ముగ్గురు సిబ్బంది చొప్పున ఉంటారు. ప్రతి రౌండ్‌లో 200 ఓట్ల లెక్కింపు జరగనుంది.

## కాంగ్రెస్ కు మళ్లీ కొత్త సారధి..



విజయవాడ, డిసెంబర్ 13, :ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పై పార్టీ కేంద్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. తొలుత నాయకత్వాన్ని మార్చాలన్న నిర్ణయానికి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలకు ఇంకా మూడేళ్ల గడువు ఉంది. ఈ మూడేళ్లలో పార్టీని బలోపేతం చేసే నేత కోసం కాంగ్రెస్ వెతుకులాట ప్రారంభించింది. హైకమాండ్ ఇప్పటికే సీనియర్ నేతల నుంచి అభిప్రాయాలను సేకరించింది.. పార్టీ వ్యవహారాల ఇన్ చార్జి ఈ నెల 21, 22 తేదీల్లో విజయవాడకు రానున్నారు. స్థానిక నేతల అభిప్రాయాన్ని కూడా తీసుకోనున్నారు. నాయకత్వ మార్పిడి అవసరమని కాంగ్రెస్ అధినాయకత్వం గట్టిగా భావిస్తుంది. తెలంగాణ, కర్ణాటకల్లో నాయకత్వాన్ని మార్చిన తర్వాత పార్టీ బలోపేతం కావడమే కాకుండా, క్యాడర్ లో జోష్ పెరిగిన విషయాన్ని ఈ సందర్భంగా కొందరు నేతలు గుర్తు చేస్తున్నారు. .. పీసీసీ అధ్యక్షుడిగా సాకే శైలజనాథ్ బాధ్యతలను తీసుకుని రెండేళ్లు పూర్తయింది. అయితే ఈ రెండేళ్లలో కాంగ్రెస్ బలోపేతం అయిందా? అంటే లేదనే చెప్పాలి. ఏ ఎన్నికలోనూ పనితీరు కనపర్చ లేకపోయింది. నేతల మధ్య సమన్వయం కూడా లోపించింది. ఏ కార్యక్రమంలోనూ పట్టుమని ఇద్దరు ముఖ్య నేతలు పాల్గొన్న దాఖలాలు లేవు. తిరుపతి, బద్వేలు ఉప ఎన్నికలకు కూడా సీనియర్ నేతలు దూరంగా ఉన్నారు.. దీంతో పార్టీ అధినాయకత్వం బలమైన నేతను పీసీసీ చీఫ్ గా నియమించాలని భావిస్తుంది. రెడ్డి లేదా కాపు సామాజికవర్గం నుంచి నేతను ఎంపిక చేసే అవకాశాలున్నాయి. పార్టీ బలోపేతమయితేనే ఇతర పార్టీలు పొత్తు పెట్టుకునేందుకు ముందుకు వస్తాయని హైకమాండ్ భావిస్తుంది. అందుకే సాకే శైలజనాథ్ ను తప్పించడం ఖాయం. ఆయన స్థానంలో ఎవరు వస్తారన్నది ఆసక్తికరంగా మారింది. వచ్చే నెల మొదటి వారానికి దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది.

## అవార్డు పొందిన జర్నలిస్టులకు సన్మానం



కాగజ్ నగర్ డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి: సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని సింగిల్విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్ , టిఆర్ఎస్ నాయకుడు అబ్దుల్లా లు అన్నారు.దబంగ్ ఏ సహాఫత్ పదవ వార్షికోత్సవం సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ కు సీనియర్ బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు , అబ్దుల్ హన్నన్ కు సీనియర్ ఉర్దూ బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో ఒస్మానియా కాలనిలో అవార్డు పొందిన జర్నలిస్టులకు సన్మాన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టులు అబ్దుల్ రహమాన్ , అబ్దుల్ హన్నన్ లు చేస్తున్న సేవలను గుర్తిస్తూ అవార్డు పొందడం చాలా సంతోషకరం గా ఉందని అన్నారు. సామాజిక స్పృహతో వీరు వృత్తిపరంగా తోపాటు అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నారని వీరి సేవలు అమోఘమని తెలిపారు.పత్రికారంగంలో దూసుకుపోతు ప్రజలకు సేవ చేస్తూ ప్రభుత్వ నికి ప్రజలకు వారధిగా నిలుస్తూ పేద ప్రజలకు దిక్సుచి నిలుస్తున్నారని అన్నారు.ఎల్లప్పుడు ప్రజల కోసం తపిస్తూ ప్రజల పక్షాన నిలబడే వారని అన్నారు.భవిష్యత్తులో మరిన్ని సేవలు అందిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ అమన్ ఉల్ల పర్వేజ్, టిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా, జమతే ఇస్లామి ఏ హింద్ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం,నాయకులు సయ్యద్ నిసర్,అమర్ బిన్ అహ్మద్, అవద్ బిన్ యాహియ, అఫ్సర్ ,మన్సూర్, మిషిర్, ఇస్లాం బిన్ అహ్మద్, నజీర్, అర్షద్, మోసిన్ బిన్ అహ్మద్, సఫన్, మొహమ్మద్, అమర్ బిన్ అబ్దుల్ల తదితరులు పాల్గొన్నారు.

## కారిడార్‌ను ప్రారంభించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)



బనారస్‌లోని బాబాకు సకల దివ్య శక్తులు వస్తాయని చెబుతారు. ఈరోజు ఇక్కడికి వచ్చిన నాకు అదే అనుభవం ఎదురవుతోంది. ఈరోజు సోమవారం శివునికి ఇష్టమైన రోజు. విక్రమ్ సంవత్ 2078, దశమి తిథి కొత్త చరిత్రను సృష్టిస్తోంది.' అని మోడీ చెప్పారు. ఈ రోజు విశ్వనాథ్ ధామ్ అనూహ్యమైన.. అనంతమైన శక్తితో నిండి ఉంది. ఆయన వైభవం విస్తరిస్తోంది. ఆకాశాన్ని తాకడం దీని ప్రత్యేకత. ఇక్కడ చుట్టూ కోల్పోయిన అనేక పురాతన దేవాలయాలు కూడా తిరిగి స్థాపించడం జరిగింది అంటూ ప్రధాని మోడీ పేర్కొన్నారు.క్యాంపస్ 3 వేల చదరపు అడుగుల నుంచి 5 లక్షల చదరపు అడుగులకు పెరిగిందని ప్రధాని తెలిపారు. విశ్వనాథ్ ధామ్ పూర్తి చేయడంతో, స్వామిని చూడటానికి ఇక్కడ చేరుకోవడం సులభం అయింది. ఇక మన వృద్ధ తల్లిదండ్రులు పడవలో జెట్టీకి వస్తారు. జెట్టీ నుండి ఎస్కలేటర్ ఉంది. అక్కడ నుంచి గుడికి. దర్శనం కోసం గంటల తరబడి నిరీక్షించడం..ఇబ్బందులు ఇకపై ఉండవు. గతంలో ఇక్కడ ఆలయ విస్తీర్ణం కేవలం 3 వేల చదరపు అడుగులు కాగా, ఇప్పుడు దాదాపు 5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలోకి మారిందని కొత్త ఏర్పాట్ల గురించి ప్రధాని మోడీ వివరించారు.

మోడీ కూలీలకు క్రెడిట్ ఇచ్చారు..వారిపై పూల వర్షం కురిపించారు..

మోడీ కాశీ అభివృద్ధి పనులలో పాలుపంచుకున్న కార్మికులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశీలో ఒకే ప్రభుత్వం ఉంది, ఎవరి చేతిలో దమ్ము ఉందో వారి ప్రభుత్వం ఉంది. ఈ రోజు, ఈ గ్రాండ్ కాంప్లెక్స్ నిర్మాణంలో తమ చెమటలు పట్టించిన మా కార్మిక సోదరులు.. సోదరీమణులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని చెప్పారు. అంతేకాకుండా కరోనా యొక్క ఈ వ్యతిరేక కాలంలో కూడా, వారు పనిని ఇక్కడితో ఆపనివ్వలేదు. ఈ స్నేహితులను కలిసే అవకాశం నాకు ఇప్పుడే వచ్చింది. ఆయన ఆశీస్సులు పొందే అదృష్టం నాకు కలిగింది. మా కళాకారులు, పరిపాలనా వ్యక్తులు, కుటుంబం, ప్రతి ఒక్కరినీ నేను అభినందిస్తున్నాను. నేను యూపీ ప్రభుత్వానికి.. ఆదిత్యనాథ్ జీని కూడా అభినందిస్తున్నాను అంటూ అందరినీ అభినందనలతో ముంచెత్తారు.

సుల్తానులు వస్తూ పోతూనే ఉన్నారని , కాశీ శాశ్వతమని మోడీ అన్నారు. ఎందరు సుల్తానులు వచ్చి పోయినా బనారస్ మిగిలిపోయింది. బనారస్ తన రసాన్ని వెదజల్లుతోంది. శివదేవుని ఈ నివాసం శాశ్వతమైనది మాత్రమే కాదు, దాని అందం ఎల్లప్పుడూ ప్రపంచాన్ని ఆకర్షించింది. కాశీ దివ్య స్వరూపం పురాణాలలో వివరించారు. ఈ నగరంపై దాడి జరిగింది. ఔరంగజేబు దౌర్జన్యాలు, భయాందోళనల చరిత్రే సాక్షి. మతోన్మాదంతో సంస్కృతిని అణిచివేసేందుకు ప్రయత్నించారు. ఈ కాశీ నేల ప్రపంచంలోని ఇతర ప్రాంతాల కంటే భిన్నంగా ఉంటుంది. అంటూ కాశీ ప్రాశస్త్యాన్ని మోడీ వివరించారు.

కాశీ వీధుల్లో తిరుగాడిన ప్రధాని మోడీ

రెండు రోజుల పాటు వారణాసి పర్యటనలో ప్రధాని ఉంటారు. సోమవారం, డిసెంబర్ 13 ఉదయం పదకొండు గంటలకు కాశీకి చేరుకున్నారు. పదకొండు గంటలకు కాలభైరవ దేవాలయంలో పూజలు చేశారు. పూజల అనంతరం ఖిర్కియా ఘాట్ వరకు కాలినడకన వెళ్లారు. ఇక్కడి నుంచి పడవలో విహారయాత్రలో కూర్చున్న మోడీ లలితా ఘాట్‌కు చేరుకున్నారు. లలితా ఘాట్ నుంచి గంగాజల్ తీసుకుని కాశీ విశ్వనాథ్ ధామ్ చేరుకున్నారు. బాబాకు గంగాజలంతో అభిషేకం చేశారు.

రూ. 800 కోట్లతో విశ్వనాథ ధామ్ పునరుద్ధరణ

మోడీ కలల ప్రాజెక్టు కాశీలోని విశ్వనాథ్ ధామ్ రూ. 800 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించారు. భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పురాతన ఆలయం అసలు రూపాన్ని కొనసాగిస్తూ, 5 లక్షల 27 వేల చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో కాశీ అభివృద్ధి చేశారు.

## 21 ఏళ్ల తర్వాత భారత్‌కు అందాల కిరీటం

(మొదటి పేజీ తరువాయి)

ఇలాట్ నగరం జరిగిన 70వ మిస్ యూనివర్స్ పోటీల్లో పరాగ్వే, దక్షిణాఫ్రికా సుందరీమణుల నుంచి హర్నాజ్ తీవ్ర పోటీ ఎదుర్కొని.. చివరకు అందాల కిరీటాన్ని హర్నాజ్ సొంతం చేసుకున్నారు.విజేతగా నిలిచిన హర్నాజ్ సంధుకు గతేడాది మిస్ యూనివర్స్ మెక్సికో భామ అంద్రాయా మెజా కిరీటాన్ని అలంకరించారు. ఈ పోటీల్లో పర్వాగే సుందరి నాడియా ఫెర్రెరా ఫస్ట్ రన్నరప్‌గానూ, దక్షిణాఫ్రికా యువతి లలీలా స్వానే రెండో రన్నరప్‌గానూ నిలిచారు. టాప్–3 రౌండ్‌లో 'నేడు తీవ్ర ఒత్తిళ్లకు గురవుతున్న యువతులకు ఎలా ఎదుర్కోవాలో మీరు ఏ సలహా ఇస్తారు' అనే ప్రశ్నకు సంధు ఇచ్చిన సమాధానం న్యాయనిర్ణేతలను మెప్పించింది.'నేటి యువత ఎదుర్కొంటున్న అతి పెద్ద ఒత్తిడి.. తమను తాము నమ్ముకోవడం. మీరు ప్రత్యేకమైనవారని తెలుసుకోవడం మిమ్మల్ని అందంగా చేస్తుంది. మిమ్మల్ని ఇతరులతో పోల్చుకోవడం మానేయండి.. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మరిన్ని ముఖ్యమైన విషయాల గురించి మాట్లాడుదాం.. బయటకు రండి.. మీ కోసం మాట్లాడండి.. ఎందుకంటే మీరు మీ జీవితానికి నాయకుడు.. మీరు మీ స్వంత గొంతుక.. నేను నన్ను నమ్ముకున్నాను.. అందుకే నేను ఈ రోజు ఇక్కడ నిలబడి ఉన్నాను' అని సమాధానం ఇచ్చారు.ఇక టాప్–5 పోటీల్లో 'చాలా మంది ప్రజలు వాతావరణ మార్పు ఒక బూటకమని అనుకుంటారు.. వారిని ఒప్పించడానికి మీరు ఏమి చేస్తారు' అన్న ప్రశ్నకు సంధూ సంతృప్తికరమైన సమాధానం ఇచ్చారు.

## యాసంగి పంట కొరకు సాగర్ నీరు విడుదల

### మండల రైతులకు తెలియజేసిన సర్పంచి కొమ్మినేని ఉపేందర్



బోనకల్, డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని రైతు సోదరులకీ తెలియజేయునది ఏమనగా ఎన్ ఎస్ పి సాగర్ కాలువ నీళ్లు యాసంగి పంటకు 15వ తారీఖు నాడు పాలేరు నుండి నీళ్లను విడుదల చేయడం జరుగుతుంది. కావున రైతు సోదరులందరు మొక్కజొన్న వేసే రైతులందరూ 16 వ తారీఖున కాలువ నీళ్ళువస్తాయి కావున మండలంలోని రైతు సోదరులందరూ గమనించి జనవరి 5వ తారీకు వరకు కాలువ నీళ్లు ఎలాంటి బందు లేకుండా వస్తాయని, కనుక రైతులు మొక్కజొన్న వేసుకో గలరనీ సర్పంచి కొమ్మినేని ఉపేందర్ మండల రైతు సోదరులు అందరికీ తెలియజేయడం జరిగింది. కావున మండల రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల సమన్వయ కమిటీ నాయకులు వేమూరి ప్రసాద్ , రావినూతల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను అందించిన తాసిల్దార్ జగదీశ్వర్ ప్రసాద్....



ఎర్రంపాలెం డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి, : మండలంలోని మామునూరు గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నందు ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించే ఎస్సీ విద్యార్థులకు ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ కోసం సమర్పించవలసిన ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలను విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్ చేతుల మీదగా కుల ధ్రువీకరణ పత్రాలను అంద చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ మీసేవ, రెవెన్యూ, పాఠశాలల యాజమాన్యాలు సంయుక్తంగా విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైన ధృవీకరణ పత్రాలను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మార బత్తుల మోహన్ రావు, హెచ్ఎం జగదీష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల 24 న కోనేరు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు



కాగజ్ నగర్ డిసెంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి : కాబోయే నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే దంపతులు. ఈనెల 24 వ తేదీన కాగజ్ నగర్ పట్టణంలోని నిత్యాన్నదాన సత్రంలో కోనేరు ఛారిటబుల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రమాదేవి దంపతులచే కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సామూహిక వివాహాల కార్యక్రమంలో భాగంగా పెంచికలపేట్ మండలం లోడ్పెల్లి గ్రామానికి చెందిన రవితేజ–సంధ్యారాణి బెల్లంపల్లి కన్నెపెల్లి మండలం మెట్ పల్లి గ్రామానికి చెందిన స్వామి–సోని కాబోయే నూతన దంపతులకు నూతన పట్టు వస్త్రాలను అందజేసిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రమాదేవి దంపతులు... ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణ రావు గారు ఎమ్మెల్యే గారి కుమారుడు కోనేరు వంశి తదితరులు పాల్గొన్నారు

## కొవిడ్ టీకా ఆవశ్యతకపై ప్రజలకు విద్యార్థులే అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 13, ప్రజాపాలన:కొవిడ్ వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకోవడం, వ్యాక్సినేషన్ ఆవశ్యకతపై ప్రజలందరికీ తెలిసేలా అధికార యంత్రాంగంతో పాటు విద్యార్థులు చొరవ తీసుకొని అవగాహన కల్పించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వాగ్దేవి, మిమ్స్, సి.వి. రామన్ తో పాటు పలు కళాశాలలను సందర్శించి విద్యార్థినీ, విద్యార్థులకు కొవిడ్ వ్యాక్సినేషన్పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక కార్యచరణ ద్వారా వ్యాక్సినేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని, 18 సం?ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ తీసుకునేలా వారి వద్దకే వెళ్ళి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంలో వ్యాక్సిన్ తీసుకోని విద్యార్థుల తల్లిదండ్రులతో.. చరవాణి ద్వారా సమాచారం అందించి టీకా తీసుకునేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్నాయక్, రాజన్న మండల అధికారి వేణు, తహశీల్దార్ రాజేశ్వర్, జిల్లా ఉప వైద్యాధికారి డా? బాలాజీ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మాస్క్ పెనాల్టీలు 31 కోట్లు

హైదరాబాద్,డిసెంబర్ 13, :మాస్క్ ధరించని నిర్లక్ష్యం ఖరీదు 31 కోట్లు..యస్ విూరు వింటున్నది నిజం.. ఏడాది వ్యవధిలో మాస్క్ దరించని వారికి ప్రభుత్వం విధించిన జరిమానా ఇది.. పది రూపాయల మాస్క్ తో ముక్కు ? మూతి మూసు కోవడానికి నిర్లక్ష్యం వహించిన వారు వెయ్యి రూపాయల చొప్పున చేతి చమురు వదిలించుకున్నారు.మళ్లి తర్డ్ వేవ్ తప్పదని.. కొత్త వేరియంట్ రూపంలో ఒమిక్రాన్ ముప్పు ముంచు కొస్తుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మాస్క్ రూల్ మాస్ట్గా మారింది.. మరోసారి జరిమానాలు చర్చనీయాంశంగా మారాయి.. కొవిడ్ మహమ్మారి మూడో ముప్పు, దానికి తోడు కొత్త వేరియంట్ ఒమిక్రాన్ విజృంభిస్తున్న తరుణంలో కట్టడి చర్యలకు మరోసారి ప్రభుత్వం ఉపక్రమించింది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్క్ ధరించాలనే



నిబంధనను విధించింది. మాస్క్ లేకుండా విచ్చలవిడిగా తిరిగే వారికి రూ.వెయ్యి జరిమానా విధించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజూ తనిఖీలు నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలోని పోలీసు సిబ్బంది ప్రతిరోజూ తనిఖీలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇళ్ల నుంచి బయటకు వస్తే మాస్క్ ధరించి రావాలని సూచిస్తున్నారు. అయినా కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మాస్క్ ధరించకుండా రోడ్లపైకి వస్తున్న వారికి పోలీసులు జరిమానా విధిస్తున్నారు. వాహనదారులు, ప్రజలకు మాస్క్పై అవగాహన కల్పిస్తున్నారు. 2020 సంవత్సరంలో మార్చి నెలలో దేశవ్యాప్తంగా మొదటి దఫా కరోనావ్యాప్తి మొదలైంది.. కరోనా నుండి స్వీయ రక్షణ పొందాలంటే మాస్క్ తప్పనిసరని వైద్యులు హెచ్చరించారు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అదే సూచించింది. మొదటిదశ కరోనా వ్యాప్తి కాస్త తగ్గుముఖం పట్టడంతో చాలామంది మాస్కులు తీసేశారు.. దాని పర్యావసానమే రెండవదశలో ఊహించని ప్రాణనష్టం? వందలాది మంది పిట్టల్లా రాలి పోయారు..అందులో సాధారణ ప్రజలతో పాటు ప్రముఖులు కూడా ఉన్నారు.. ఈ నేపథ్యంలో మాస్క్ రూల్ మరింత కఠినంగా అమలులోకి వచ్చింది.. డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్-2005 ప్రకారం మాస్క్ దరించని వారికి వెయ్యి రూపాయల జరిమానా విధించారు.. ఒక్క వరంగల్ జిల్లాలోనే ఇలా ఏడాది వ్యవదిలో మాస్క్ నిబంధనలు ఉల్లంఘించిన 3,26,858 మందికి జరిమానాలు విధించారు.. వీరంతా 31 కోట్ల రూపాయలు జరిమానా రూపంలో చెల్లించారని పోలీస్ క్రైమ్ రికార్డ్స్ చెబుతున్నాయి..మరోవైపు, కోవిడ్ వ్యాక్సిన్ వేసుకున్న తర్వాత మరింత నిర్లక్ష్యం పెరిగింది.. చాలామంది మాస్క్ లు తీసేశారు.. కనీసం గుంపులుగా ఉన్న చోట, రాజకీయ సమావేశాలు, శుభకార్యాలు, పబ్లిక్ ప్లేస్, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లలో కూడా మాస్క్ దరించడం లేదు. పది రూపాయలు పెట్టి మూతికి మాస్క్ పెట్టుకోవడానికి నిర్లక్ష్యం వహిస్తున్న వారు వెయ్యి రూపాయల జరిమానా చెల్లించి జేబులు కాళీ చేసుకుంటున్నారు.. మళ్ళీ థర్డ్ వేవ్ తప్పదని.. ఒమిక్రాన్ వేరియంట్ ముప్పు ముంచుకొస్తుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వరంగల్ లో పోలీసులు మాస్క్ రూల్స్ మస్ట్ చేశారు.. ఎవరికి వారు మాస్క్ ధరించి స్వీయ రక్షణ పొందాలని సూచిస్తున్న పోలీసులు మాస్క్ దరించని వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు. ఈ చిన్న నిర్లక్ష్యం ఖరీదు ఎంతటి బారీ మూల్యంగా మారిందో చూశారు కదా? మాస్క్ నిర్లక్ష్యం ఖరీదు పెరిగి పెద్దదై కోట్ల రూపాయల జరిమానాగా మారగా? ఇదే నిర్లక్ష్యం కొందరి ప్రాణాలు మింగేసింది? ఇక థర్డ్ వేవ్ ముందుంది.. సో బీ కేర్ ఫుల్?

## 2022లో రేవంత్ పాదయాత్ర

హైదరాబాద్, డిసెంబర్ 13, :పాదయాత్ర..ఈ రాజకీయ నాయకుడి జీవితంలోనైనా కీలక ఘట్టం. పాదయాత్ర నాయకులని ప్రజలకు మరింత దగ్గర చేస్తుంది. అందుకే పాదయాత్రలు చేసే నాయకులకు కాస్త ఫాలోయింగ్ ఉంటుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో పాదయాత్ర చేసిన నేతలు మంచి విజయాలే అందుకున్నారు. వైఎస్సార్, చంద్రబాబు, జగన్లు అందుకు ఉదాహరణ. అయితే ఇప్పుడు తెలంగాణలో ఈ పాదయాత్ర ట్రెండ్ కాస్త ఎక్కువగా ఉంది.ఇప్పటికే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్?విడతల వారీగా పాదయాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మొదట విడత పాదయాత్రని పూర్తి చేసుకున్న బండి..త్వరలోనే రెండో విడత పాదయాత్రని మొదలుపెట్టనున్నారు. ఇటు వైఎస్సార్టీపీ అనే పార్టీ పెట్టి షర్మిల సైతం పాదయాత్ర చేస్తున్నారు. అయితే టిపిసిసి అధ్యక్షుడు అయ్యాక రేవంత్ రెడ్డి కూడా పాదయాత్ర చేస్తారని ప్రచారం జరిగింది.కానీ ఆయన ఇంకా పాదయాత్ర మొదలుపెట్టలేదు. పార్టీలో ఉన్న కొన్ని అంతర్గత సమస్యల వల్లే పాదయాత్ర చేయలేదని తెలుస్తోంది. అయితే రేవంత్ పార్టీ పగ్గాలు చేపట్టాకే కాంగ్రెస్కు కొత్త ఊపు వచ్చింది. ఆయన చాలావరకు పార్టీని రేసులోకి తీసుకొచ్చారు. ఇలాంటి సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తే ఇంకా పార్టీకి మైలేజ్ వస్తుంది. అందుకే రేవంత్ సైతం పాదయాత్ర చేయడానికి మొగ్గ చూపుతున్నారు గానీ?కొందరు సీనియర్లు దానికి అడ్డుపుల్ల వేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉంది?ఈలోపు పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసి?పాదయాత్ర చేయాలని రేవంత్ ఫిక్స్ అయినట్లు సమాచారం.ఎన్నికలకు ముందు ఏడాది పాదయాత్ర చేస్తే పార్టీకి ఇంకా ప్లస్ అవుతుందనేది రేవంత్ ఆలోచనగా తెలుస్తోంది. అందుకే వచ్చే ఏడాది అయినా పాదయాత్రతో జనంలోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే పాదయాత్ర చేస్తేనే కాంగ్రెస్కు అడ్వాంటేజ్ పెరుగుతుందని చెప్పాలి?అప్పుడు జనంలోకి ఎక్కువ వెళుతుంది. లేదంటే కాంగ్రెస్ పార్టీకి మరోసారి అధికారం దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి.

## మహబూబ్ నగర్ లో నేతల కుమ్ములాటలు

పాలమూరు, డిసెంబర్ 13, :వార్దిదరూ అధికారపార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులే. కార్యకర్తలను సమన్వయం చేసన్తూ పార్టీని ముందుకు నడపాల్సిన ఆనేతల మధ్య కుమ్ములాటలు సాగుతున్నాయి.సొంత పార్టీ నేతల కుమ్ములాటలు నియోజకవర్గంలో మరో పార్టీకి అవకాశం ఇచ్చేలా ఉన్నాయంట. ఇక నేతల తీరుతో విసిగి పోతున్న క్రిందిస్ధాయి నేతలు, కార్యకర్తలు ప్రత్యామ్నాయాలను చూసుకుంటున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని గులాబీ పార్టీలో కొనసాగుతున్న అంతర్గత కుమ్ములాటలుఆ పార్టీ అదిష్టానానికి తల నొప్పిగా మారాయి. నియోజకవర్గాల్లోని నేతలు గ్రూపులుగా విడిపోయి? ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వర్సెస్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి మధ్య వర్గపోరు నడుస్తోంది. టీఆర్ఎస్ పార్టీ నేతలు కార్యకర్తలు రెండు వర్గాలుగా చీలిపోయారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నుంచే కొనసాగుతూ వస్తున్న అంతర్గత కుమ్ములాటలు ఇప్పుడు పీక్స కి చేరాయి.ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మధ్య ఉన్న గొడవలతో నియోజకవర్గంలోని క్యాడర్ రెండుగా చీలింది. నియోజకవర్గంపై పూర్తి స్థాయి పట్టు కోసం పావులు కదుపుతున్న ఈ నేతలిద్దరు వేదికలు పంచుకుంటూనే, వెనక గోతులు తవ్వుకుంటున్నారు. నేడో రేపో అసెంబ్లీ ఎన్నికలన్నట్లు తమ బలం పెంచుకునేందుకు రాజకీయాలు నడుపుతున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ ఆశించిన ఎమ్మెల్సి కసిరెడ్డికి నిరాశే మిగిలింది. జైపాల్ యాదవ్ కు అధిష్టానం అవకాశం కల్పించింది. దీంతో కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎమ్మెల్సిగా కొనసాగుతూ నియోజకవర్గంలో చాపకింద నీరులా తన అనుచర గణాన్ని పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం కల్వకుర్తిలోని జడ్పీటీసిలు, ఎంపీపిలు, ఎంపిటీసిలు, సర్పంచులు సైతం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గాలుగా వీడిపోయి కార్యక్రమాలు జరుపుకుంటున్నారు. పార్టీలో అసలు ఉద్యమకారులు పక్కకు పోయారు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు తమ ప్రాబల్యాన్ని చూపించు కోవాలని పరితపిస్తున్నారని కల్వకుర్తి రాజకీయ నాయకులు గుసగుసలాడుకుంటున్నారు. ఆ మధ్య ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే జైపాల్యాదవ్ రైతుబందుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కాని సమావేశం విషయాన్ని తనకు ఇవ్వలేదని ఎంపీపీ అనిత రాథోడ్ అసంతృప్తి వ్యక్తం చేసింది. తనకు తెలియకుండా తన చాంబర్లో సమావేశం ఎలా నిర్వహిస్తారని ఎమ్మెల్యేతో వాగ్వివాదానికి దిగింది. ఇలా వర్గాలుగా స్థానిక ప్రజా ప్రతినిధులు విడిపోవడంతో పార్టీ క్యాడర్లో గందరగోళం నెలకొంది. తాజాగా కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన నూతన వ్యవసాయ చట్టాలను నిరసిస్తూ నిర్వహించిన భారత్ బంద్లో ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు వేర్వేరుగా మొదట బంద్లో పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమనగల్లులో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు.దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం, తోపులాట జరిగింది. ఇక్కడ అవకాశం కోసం ఎదురు చూస్తున్న బీజేపీ ఇద్దరిలో ఎవరో ఒకరు తామ పార్టీలోకి రాకపోతారా..ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత తమకు కలిసిరాక పోతుందా అని లెక్కలేస్తున్నారు.

## సిటీ చుట్టూ ఐటీ ఇండస్ట్రీ

హైదరాబాద్, డిసెంబర్ 13, :రాష్ట్ర రాజధాని హైదరాబాద్లోని మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, నానక్రాంగూడ వంటి పశ్చిమ ప్రాంతాల్లో మాత్రమే కేంద్రీకృతమై ఉన్న ఐటీ రంగాన్ని నగరం నలువైపులా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ గ్రిడ్ (గ్రోత్ ఇన్ డిస్పెర్షన్) పాలసీని తీసుకొచ్చింది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రకటిస్తూ రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. దాదాపు 30 శాతానికి పైగా ఐటీ నిపుణులు తూర్పు హైదరాబాద్లో నివాసముంటూ పశ్చిమ హైదరాబాద్కు వెళుతున్నారు. దీనివల్ల వారి ప్రయాణానికి అధిక సమయం పడుతుండటంతోపాటు నగరం ఇరుకుగా మారుతోంది. ఈ నేపథ్యంలో నగరంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న వివిధ పారిశ్రామిక ప్రాంతాలను ఐటీ పార్కులుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.కూకట్పల్లి, గాంధీనగర్, బాలపూర్, మల్లాపూర్, మౌలాలి, సతన్నగర్ ఇండస్ట్రియల్ ఏరియా, ఉప్పల్, నాచారం, పటాన్చెరు (పాక్షికంగా), కాటేదాన్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఏరియా, ఏఐఈ రామచంద్రాపురం కలిపి మొత్తం 11 పారిశ్రామిక ప్రాంతాలను ఐటీ పార్కులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటికి అదనంగా కొంపల్లిలో ఐటీ టవర్ ఏర్పాటు చేయాలని, కొల్లూరు/ఉస్మాన్సాగర్లో ఐటీ పార్కును నిర్మించనుంది. తొలి విడతగా ఉప్పల్, పోచారం, నాచారం, కొంపల్లి, కొల్లూరు/ఉస్మాన్సాగర్, కాటేదాన్, శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో ఐటీ పార్కులను ఏర్పాటు చేస్తారు. కొత్త ఐటీ విధానంలో ఇప్పటికే ఐటీ పరిశ్రమలు ఉన్న పశ్చిమ ప్రాంతాలకు మినహా నగరంలోని మిగిలిన ప్రాంతాల్లో ఏర్పాటయ్యే ఐటీ పరిశ్రమలకు ప్రోత్సాహకాలివ్వనుంది.కమర్షియల్ కేటగిరీ నుంచి పారిశ్రామిక కేటగిరీకి విద్యుత్ కనెక్షన్ను మార్పిడి చేస్తారు. ఐదేళ్ల పాటు ఏడాదికి రూ.5 లక్షలకు మించకుండా పారిశ్రామిక విద్యుత్ టారిఫ్లో యూనిట్కు రూ.2 చొప్పున అదనపు రాయితీ. ఏడాదికి రూ.10లక్షకు మించకుండా ఐదేళ్ల పాటు 30శాతం వరకు లీజు అద్దెలో సబ్సిడీటీఎస్ఐఐసీ/ఐలాకు సంబంధించిన పారిశ్రామిక భూముల్లో కనీసం 50 శాతం నిర్మిత ప్రాంతాన్ని ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు వినియోగిస్తే, సదరు డెవలపర్కు రాయితీ, ప్రోత్సాహకాలు వర్తిస్తాయి. మొత్తం భూమికి సంబంధించిన కనీస రిజిస్ట్రేషన్ విలువలో 30 శాతాన్ని కన్వర్షన్ ఫీజుగా ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఆథారిటీకి చెల్లించాల్సి ఉంటుంది.

## కమలంలో కోదరండరాం పార్టీ విలీనం..?

వరంగల్, డిసెంబర్ 13, :భారతీయ జనతా పార్టీ? తెలంగాణ రాష్ట్రంలో చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఢికొట్టేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు చేస్తుంది బీజేపీ. ఈ నేపథ్యంలో? తెలంగాణ ఉద్యమ కారులను.. పార్టీ లో చేర్చుకునేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఇందులో భాగంగానే.. ఇప్పటికే మాజీ మంత్రి ఈటల రాజేందర్ ను బీజేపీలోకి ఆహ్వానించగా? ఇటీవలే.. విఠల్ కు కండువా కప్పింది.అటు.. కేసీఆర్ పై వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లన్న ను కూడా బీజేపీ లో ఆహ్వానించి? బలంగా తయారువుతోంది. ఇక తాజాగా మరో ఉద్యమ కారుడికి వల వేసింది భారతీయ జనతా పార్టీ. తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన? తెలంగాణ జనసమితి పార్టీ అధినేత, ప్రొఫెసర్ కోదండరాం ను టార్గెట్ చేసింది బీజేపీ పార్టీ. తమ పార్టీలోకి రావాలని? ఆయనను ఆహ్వానించింది బీజేపీ పార్టీ. ఇప్పటికే దీనిపై కోదండరాం తో చర్చలు కూడా జరిగాయట. అన్ని సెట్ అవుతే.. పార్టీనే విలీనం చేసేందుకు కోదండరాం సిద్ధంగా ఉన్నారని సమాచారం అందుతోంది.

మరో వైపు 3 నుంచి 70 కు ఎలా తెలంగాణలో ప్రస్తుతం బీజేపీ బలం కేవలం 3 సీట్లే. అవును పార్టీకి ఉన్నది 3 సీట్లే కానీ?నెక్ట్స ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ని మట్టికరిపించి 70 సీట్లు గెలిచి అధికారంలోకి వస్తామని కమలనాథులు చెబుతున్నారు. అంటే 3 సీట్ల నుంచి బీజేపీ సీట్లకు ఎదగగలదా అంటే? ఏమో చెప్పలేం?ఎందుకంటే రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. ఎందుకంటే ఒకప్పుడు బీజేపీ ప్రయాణం రెండు సీట్లతోనే మొదలుపెట్టి..ఇప్పుడు కేంద్రంలో 300 సీట్లపైనే బలంతో అధికారంలో ఉంది.లాగే వెస్ట్ బెంగాల్లో బీజేపీకి 10 సీట్లు వచ్చే బలం కూడా లేదు?కానీ ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో 80 సీట్లపైనే గెలుచుకుని, తృణమూల్ కాంగ్రెస్కు గట్టి పోటీ ఇచ్చింది. కాబట్టి రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. ఇప్పుడు తెలంగాణలో 3 సీట్లే ఉండొచ్చు?కానీ రేపటి రోజున 70 సీట్లు గెలుచుని అధికారంలోకి రావొచ్చు. కాబట్టి రాజకీయాల్లో అంచనాలు మారిపోతాయి.సరే అంచనాలు పక్కనబెడితే..వాస్తవ పరిస్తితులని చూస్తే?బీజేపీకి అంత బలం ఉందా? అంటే ప్రస్తుతానికి లేనట్లే కనిపిస్తోంది. ఎందుకంటే గత ఎన్నికల్లో ఆ పార్టీ 105



స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. కానీ నిదానంగా టీఆర్ఎస్పై వ్యతిరేకత, అలాగే బీజేపీలో బలమైన నాయకులు చేరుతూ వస్తుండటంతో పరిస్తితి మారింది. ఉపఎన్నికల్లో టీఆర్ఎస్ని ఓడించి బీజేపీ సత్తా చాటింది. కాకపోతే వచ్చే ఎన్నికల్లో కూడా సత్తా చాటాలంటే బీజేపీ ఇంకా బలపడాలి.వాస్తవానికి చూసుకుంటే బీజేపీకి మెజారిటీ నియోజకవర్గాల్లో బలం లేదు. కాస్త గట్టిగా కష్టపడితే ఒక 50 నియోజకవర్గాల్లో బలమైన నేతలు, కార్యకర్తలు దొరికే అవకాశం ఉంది. అంటే దాదాపు 70 నియోజకవర్గాల్లో బీజేపీకి బలమైన నాయకులు గానీ, క్యాడర్ గానీ దొరికే అవకాశాలు తక్కువ ఉన్నాయి. అలాగే వేలాది పోలింగ్ బూత్లలో బీజేపీకి క్రియాశీల కార్యకర్తలు లేరు. పోనీ మోదీ ఇమేజ్తో ముందుకెళ్లాలంటే ఇవేమీ పార్లమెంట్ ఎన్నికలు కాదు?అసెంబ్లీ ఎన్నికలు కాబట్టి..బీజేపీ 70 సీట్లు గెలవాలంటే ఎంత కష్టపడాలి..ఎన్ని అద్భుతాలు జరగాలి అనేది ఊహించుకోవచ్చు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేద్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 14, డిసెంబరు 2021


## ముంచుకొస్తున్న ముప్పు

సమస్త జీవన రంగాలనూ ఇప్పటికే చుట్టుముట్టిన ప్లాస్టిక్ వ్యర్థాలు మున్ముందు మరింత ముప్పుగా పరిణమించబోతున్నాయని పర్యావరణ మంత్రిత్వ శాఖ నివేదిక చేస్తున్న హెచ్చరిక అందరి కళ్లూ తెరిపించాలి. ఈ బెడద నుంచి బయటపడాలన్న ప్రయత్నాలు నత్తనడకనే ఉండటం ఆందోళన కలి గిస్తోంది. దేశంలో ఏటా 33 లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు పుట్టుకొస్తున్నాయని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు(సీపీసీబీ) ఎన్నడో అంచనా వేసింది. అయిదేళ్లలో ఇది రెట్టింపుకన్నా ఎక్కువైందని తాజా గణాంకాలు చెబుతున్నాయి. సగటున ఏడాదికి 21.8 శాతం వ్యర్థాలు కొత్తగా వచ్చిపడుతున్నాయి. ఇందుకు ఆధునిక జీవనశైలిని, ప్రభుత్వాల నిర్లిప్త ధోరణిని ప్రధానంగా తప్పుబట్టాలి. ఏడాదిన్నరగా పట్టి కుదుపుతున్న కోవిడ్ మహమ్మారి కూడా ఈ వ్యర్థాల పెరుగుదలకు కారణమే. అయినా కదలికేది? ప్లాస్టిక్ వ్యర్థాల్లో 66 శాతం వాటా మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్, బెంగాల్, తమిళనాడులదే. ఆ రాష్ట్రాలు అమలు చేసే చర్యలు, వాటి లోటుపాట్లు సమీక్షించి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ తగిన సలహాలివ్వాలి. ఆ పని చురుకందుకోవాలి. ఇతర వ్యర్థాలతో పోలిస్తే దీన్ని వదుల్చుకోవడం అంత సులభం కాదు. ప్లాస్టిక్ వాడకం సదుపాయంగా ఉంటుందని చాలామంది చూస్తారు తప్ప, వాడి పడేశాక ఆ వ్యర్థాలు ఏమవుతాయన్న స్పృహ ఉండదు. పునర్వినియోగ ప్రక్రియతో అవి కొత్త రూపు సంతరించుకోవడం అంతంత మాత్రమే. దాని వాటా కేవలం 9 శాతం మాత్రమే. మిగతాదంతా నేలపై, డ్రైనేజీల్లో, నదులు, సముద్ర జలాల్లో చేరుతుంది. అవగాహన కొరవడి 12 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలను తగలబెడుతున్నారు. అది మరింత ముప్పుగా మారుతోంది. ప్లాస్టిక్ వ్యర్థాలు మనుషుల ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతోపాటు పశుపక్ష్యాదులకు సైతం ప్రాణాంతకంగా పరిణమిస్తాయని, వందల ఏళ్లపాటు పర్యావరణాన్ని దెబ్బతీస్తాయనే చైతన్యం జనంలో కొరవడుతోంది. ఒకసారికి మాత్రమే వినియోగపడే ప్లాస్టిక్‌ను క్రమేపీ నిషేధించాలని మన దేశం చాన్నాళ్లక్రితమే అనుకుంది. అందుకు సంబంధించిన నిబంధనలు సైతం 2016లో ఖరారయ్యాయి. మరో రెండేళ్లకు పూర్తి స్థాయి నిషేధం దిశగా చర్యలుండాలని కూడా సంకల్పించుకున్నారు. కానీ ఆచరణ అంత మెరుగ్గా లేదు. వచ్చే ఏడాది జూలైకల్లా ఒకసారి వాడే ప్లాస్టిక్‌ను నిషేధించాలనుకుంటున్నట్టు 3 నెలల క్రితం కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్లాస్టిక్ అనగానే అందరికీ ప్లాస్టిక్ సీసాలు, డబ్బాలు వంటివి ఎక్కువగా గుర్తుకొస్తాయి. కానీ 320 మైక్రాన్‌ల నుంచి 50 మైక్రాన్‌లకన్నా తక్కువుండే ప్లాస్టిక్ సంచులవరకూ అన్నీ పర్యావరణాన్ని నాశనం చేసేవే. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా కేంద్ర రసాయనాలు, పెట్రో కెమికల్స్ విభాగం మార్గదర్శకాలను రూపొందించి రాష్ట్రాలకు పంపింది. కానీ వాటిని ఒక్కో రాష్ట్రం ఒక్కోవిధంగా అర్థం చేసుకుని నిబంధనలు తీసుకొచ్చాయి. ఏ రెండు రాష్ట్రాల మధ్యా సారూప్యత లేకుండా నిబంధనలుండటం వల్ల ఉత్పత్తిదారులు సులభంగా తప్పించుకుంటున్నారు. చర్యలు తీసుకునే విషయంలోనూ వివక్ష కొట్టొచ్చినట్టు కనబడుతుంది. ప్రభుత్వాలు ఎంతసేపూ చిన్న, మధ్యతరహా ఉత్పత్తిదారులపై ప్రతాపం చూపుతాయి తప్ప ప్లాస్టిక్ సీసాలు, ఇతరత్రా ఉత్పతత్నుతలు చేసే భారీ సంస్థల జోలికిపోవు. ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్‌ను ప్రపంచంలో అధికంగా ఉత్పత్తి చేసే సంస్థలేమిటో ఆరాతీయగా అందులో 90 శాతం కార్పొరేట్ కంపెనీలు ఉన్నాయని తేలింది. మనదేశానికి సంబంధించినంతవరకూ గెయిల్, ఇండియన్ ఆయిల్, హల్దియా పెట్రో కెమికల్స్, రిలయన్స్ తదితర సంస్థలు ఆ జాబితాలో ఉన్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాల్లో ప్యాకేజింగ్ వాటా 60 శాతం ఉంటుందని లెక్కేస్తున్నారు. కానీ దాన్ని అరికట్టడంపై ఇంతవవరకూ సరైన అవగాహన లేదు. 2016లో రూపొందిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం ప్లాస్టిక్ ఉత్పత్తిదారు, దిగుమతి చేసుకునే సంస్థ, దాన్ని వినియోగించే సంస్థ ఆ వ్యర్థాల నిర్వహణకు జవాబుదారీతనం వహించాలి. ఇంతవరకూ అది అమల్లోకి రాలేదు. దీంతో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ చెత్తలో కలిసిపోయి, నదీజలాల్లోకి చేరి పర్యావరణం కాలుష్యమయం అవుతోంది. వాటిని తిని మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలను పునర్వినియోగానికి అనువుగా మార్చుకునే సాంకేతికత అందుబాటులోకొచ్చినా వినియోగించుకునేవారు స్వల్పం. ఆమధ్య భారతీయ వాణిజ్య, పారిశ్రామిక సంస్థల సమాఖ్య వెలువరించిన నివేదిక ప్రకారం దేశంలో కేవలం 7,500 రీసైక్లింగ్ యూనిట్లు పనిచేస్తున్నాయి. వీటిలో అధికంగా చిన్నతరహా పరిశ్రమలే. మహమ్మారిలా విస్తరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను అదుపు చేయడం వీటివల్ల సాధ్యమేనా? మరింత మెరుగైన సాంకేతికత, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేయడంలో శాస్త్రీయ విధానాల అమలు, బడా సంస్థలు సైతం రీసైక్లింగ్ యూనిట్లు స్థాపించేలా చర్యలు తీసుకోవడం వంటివి చేస్తేగానీ లక్ష్యసాధన నెరవేరదు. ప్రభుత్వాలు చురుగ్గా కదలకపోతే సమస్య అదుపు తప్పుతుంది. కొన్ని రాష్ట్రాలు ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేసి రహదార్లు నిర్మించే ప్రక్రియకు శ్రీకారం చుట్టాయి. వీటికి నిర్మాణ వ్యయం తగ్గడంతోపాటు, మన్నిక కూడా అధికమంటున్నారు. ప్రకృతి వైపరీత్యాలు విరుచుకుపడటానికి, ప్రాణాంతక వ్యాధులు విస్తరించడానికి పర్యావరణ విధ్వంసమే కారణమని పదేపదే రుజువవుతోంది గనుక ఈ సమస్యను ఇంకెంతమాత్రమూ ఉపేక్షించడానికి లేదు. గాలి, నీరు, నేల... ఇలా అన్నిటినీ సర్వనాశనం చేసే ప్లాస్టిక్ వినియోగంపై అందరినీ చైతన్యవంతం చేసే కార్యాచరణ తక్షణావసరం.

# రైతు విజయంలో మహిళల వీరోచిత పాత్ర



రైతు చట్టాల రద్దు కోసం జరిగిన పోరాటంలో మహిళల భాగస్వామ్యం భారత మహిళా రైతులకు ఒక పెద్ద విజయం. పురుషులతో సమానంగా మహిళలు కూడా రైతులుగా సహకారం అందించారు. మహిళా సాధికారత గురించి అర్థం లేని గంభీరమైన ప్రకటనలు చేసిన విధంగా కాక, ప్రజాస్వామిక పద్ధతిలో ఒక వర్గ పోరాటం ద్వారా సాధించిన ఈ విజయం భిన్నమైనది. 'మనం సాధారణంగా గ్రామీణ మహిళలు నిరక్షరాస్యులని అనుకుంటాం. కానీ రైతు ఉద్యమం ద్వారా వారు ప్రజాస్వామ్యం అంటే ఏమిటో, ఎలా పోరాడాలో చూపించారు. వారు ఎంతో మానసిక పరిపక్వతతో, ధైర్యసాహసాలతో పోరాట పటిమను చూపించారు. తమ హక్కులను అర్థం చేసుకోవడమే కాదు. వాటి కోసం పోరాటం చేశారు. రైతు చట్టాలు సృష్టించే ఇబ్బందులు తెలిసిన నిరక్షరాస్యులైన మహిళలు...సింఘు, టిక్రీ, ఘాజీపూర్, షాజహాన్ పూర్, పల్వల్ లోని నిరసన ప్రాంతాల్లో ఒక బలమైన శక్తిగా నిలిచారు. తలపై పసుపు పచ్చని ముసుగులతో ఉన్న మహిళా రైతులు, సంవత్సర కాలంలో పురుషులతో సమానంగా అనేక కష్టనష్టాలను తట్టుకొని వారి వెన్నంటే ఉన్నారు. మూడు రైతు చట్టాలను రద్దు చేయాలనే రైతుల ప్రధాన డిమాండ్ నెరవేరడానికి సంవత్సరకాలం తీసుకుంటుందని మహిళలు ఊహించలేదు. కానీ, కాలం గడిచే కొద్దీ, ఒక కర్కశ ప్రభుత్వంతో తలపడుతున్నామనే విషయం వారికి అర్థమైంది. తమ భూములను, తమ పిల్లల భవిష్యత్తును రక్షించుకునేందుకు ఎంతకైనా తెగించే బలాన్ని ప్రతికూల పరిస్థితులే కల్పించాయి. వారు ట్రాక్టర్లు నడిపారు. పురుషులతో పాటు వంటశాలలను నిర్వహించారు. నిరసన వ్యక్తం చేస్తున్న రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉద్యమం కొనసాగడానికి అవసరమైన అన్ని పనులను చేశారు. భారతీయ కిసాన్ యూనియన్ (బి.కె.యు) రైతాంగ ఉద్యమం కోసం పెద్ద సంఖ్యలో మహిళలను సమీకరించింది. ''రైతు చట్టాల ఆర్డినెన్స్ తెచ్చినప్పుడు, వాటికి పరిష్కారం ఏమిటో తెలుసుకునే ప్రయత్నం చేశాం. ఈ రైతు చట్టాలు చిన్న రైతులు, వ్యవసాయ కార్మికులే గాక ప్రతీ ఒక్కరి చావుకు కారణమవుతాయని తెలుసుకున్న తరువాత నిరసనలను తీవ్రం చేయాలని నిర్ణయించామ'ని పంజాబ్ బికెయు అనుబంధ మహిళా సంఘం అధ్యక్షురాలు హరీందర్ బిందు తెలిపారు. 'మహిళలను ఇళ్ళ నుంచి బయటకు తీసుకొచ్చేందుకు మేం గ్రామగ్రామాన ప్రదర్శనలు నిర్వహించాం. మహిళలు పెద్ద సంఖ్యలో భాగస్వాములయ్యారు. వారు ఇంటి పని, పొలం పని ముగించుకుని మీటింగ్‌కు హాజరయ్యేవారు. ప్రతి రోజు ఉదయం 4 గంటలకు లేచి రాత్రి 11 గంటలకు పడుకునే వారు. భూమి లేకుంటే, వెలిగించేందుకు పొయ్యి ఉండదని వారు తెలుసుకున్నారు. ఆరు వందల గ్రామాల నుండి 26 వేల మంది మహిళలు ఈ నిరసనలలో పాల్గొన్నారు. ఆనాటికి కేంద్ర మంత్రిగా ఉన్న హర్‌సిమ్రత్ కౌర్ కు వ్యతిరేకంగా మహిళలు నిరసన తెలియచేయడంతో ఆమె 2020 సెప్టెంబర్ లో మంత్రి పదవికి రాజీనామా చేశార'ని బిందు తెలిపారు. ఈ పోరాటం కార్పొరేట్ వ్యవస్థకు, ఆ వ్యవస్థను సమర్థించే రాజకీయ పార్టీలకు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగింది. పెట్రోల్ బంకులు, రిటైల్ షాపులు, కొన్ని గ్రూపులకు చెందిన బహుళజాతి షాపుల ముందు మహిళల నిరసనలు వెల్లువెత్తాయి. హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో ప్రైవేటు కంపెనీలు నిర్వహించే 'టోల్ ప్లాజా'లు (రైతులు, మహిళల నిరసనల వలన) ఢిల్లీ-పంజాబ్ మధ్య తిరిగే వాహనాల నుండి ఎటువంటి ఫీజు వసూలు చేయకుండా వదిలేశారు. '2020 నవంబర్ 26న ఢిల్లీ ప్రదర్శనకు అవసరమైన ఆహార పదార్థాలు, ఇతర వస్తువులను సమీకరించడం ద్వారా మహిళలు సహాయపడ్డారు. ఇది కేవలం నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటం మాత్రమే కాదు. ఇది సామ్రాజ్యవాదానికి కూడా వ్యతిరేకంగా జరిగే పోరాటం అనే విషయం వారికి తెలుసని' హరీందర్ బిందు చెప్పారు. పంజాబ్ మహిళలు 2020 నవంబర్ 27న పోలీస్ బారికేడ్లను నెట్టుకొని హర్యానా లోని దబ్వాలీ, ఖనౌరీలకు వచ్చారు. పెద్ద సంఖ్యలో వచ్చిన మహిళలను చూసి ప్రజలు ఆశ్చర్యపోయారు. వారు అందించిన స్ఫూర్తితో హర్యానా మహిళలు వెంటనే సింఘు, టిక్రీ ప్రాంతాల్లోని నిరసనల్లో పాల్గొన్నారు. జనవరి 26న మహిళలు పంజాబ్ లో ట్రాక్టర్ల ప్రదర్శన చేశారు. ఆ రోజు వారిలో చాలా మంది ఢిల్లీలో జరిగిన కిసాన్ పరేడ్ లో పాల్గొన్నారు. పురుషులు నిర్వహించాల్సిన బాధ్యతను మహిళలు నిర్వహించిన తీరుకు ఆ ఉద్యమం ఒక సాక్షీభూతంగా నిలిచింది. నిరసన ప్రదేశాలలో పురుషులు వంట, వడ్డన, పాత్రలు శుభ్రపరిచే పని చేస్తూ కనిపించారు. ప్రతీ రోజూ టీవీ సీరియళ్లను వీక్షించే మహిళలంతా ఇప్పుడు రైతు చట్టాలపై ప్రసారమయ్యే వార్తలు, చర్చలను వీక్షించే పనిలో నిమగమయ్యారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ఏం మాట్లాడుతున్నారో వారు జాగ్రత్తగా విన్నారు.

### సమాన భాగస్వాములుగా...

ఆర్డినెన్సుల ద్వారా రైతు చట్టాలను ప్రకటించినప్పుడు, ఫైనాన్స్ కంపెనీలు సృష్టించే సమస్యల గురించి 'పంజాబ్ కిసాన్ యూనియన్' విశ్లేషించిందని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జస్బీర్ కౌర్ అన్నారు. ఆర్డినెన్సుల ద్వారా సంభవించే ప్రమాదాన్ని గుర్తించి, మహిళలు కూడా నిరసనలలో భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకున్నారు. పంజాబ్‌లో రైళ్ళ పునరుద్ధరణ తరువాత మహిళలు ఢిల్లీ వెళ్ళగలిగారు.

జనవరి 18 కార్యక్రమాన్ని 'మహిళా కిసాన్ దివస్'గా గుర్తించారు. ''మహిళలకు ఆస్తిలో వాటా ఇవ్వలేదు. వ్యవసాయ సంబంధిత ప్రక్రియల్లో భాగస్వామ్యం లేదు. కానీ రైతు కుటుంబాలకు చెందినవారిగా అనేక వ్యవసాయ పనుల్లో బాధ్యత ఉంటుంది కాబట్టి, వారు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలనుకున్నారని'' కౌర్ చెప్పారు. కొందరు మహిళలు సంవత్సరం పొడవునా ఉద్యమం జరిగిన ప్రాంతంలోనే ఉన్నారు. మహిళలను వంట చేయడానికి తీసుకొచ్చారా అని ఒక రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు కౌర్ ఆశ్చర్యపోయి, వంట చేసేది పురుషులేనని (మహిళల సహాయంతో) చెప్పారు. బహిరంగంగా మాట్లాడేందుకు సిగ్గుపడిన మహిళలు ఇప్పుడు ఆ అవరోధాలను బద్దలుకొట్టారు. వారు నిరసన పాటలను కూడా ఆలపిస్తున్నారని కౌర్ చెప్పారు. జనవరి 7వ తేదీన ప్రధాన రహదారి చుట్టుపక్కల నిర్వహించిన ప్రదర్శనలో మహిళలు పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లను నడిపారు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే, హర్యానా నుండి మహిళలు భారీగా తరలివచ్చారని కౌర్ చెప్పారు. హర్యానా మహిళలంతా ముసుగులు ధరించి ఉద్యమంలో పాల్గొన్నారు. ఒక గ్రామంలో, సరిహద్దు ప్రాంతంలో కొనసాగుతున్న నిరసన కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఇంటికొకరిని పంపించాలని మహిళలే ప్రకటించి, సమీకరించే బాధ్యతను తమంతట తామే తీసుకున్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ, వారి పిల్లల కోసం మెరుగైన వైద్యం, విద్య గురించి మాట్లాడడం నిజంగా గొప్ప విజయంగా భావించవచ్చు. దశాబ్దాల తరబడి లోలోపల వుండిపోయిన తమ భావాలను బహిరంగంగా వ్యక్తీకరించే విధంగా, రైతు ఉద్యమంలో భాగస్వాములైన మహిళలకు ఇదొక అవకాశమని ఐద్వా (అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం) మాజీ జాతీయ కార్యదర్శి జగ్మతీ సంగ్వాన్ చెప్పారు. కుటుంబ పెద్దలు వీరిని అనుచరులుగా తీసుకొచ్చినట్లు కాకుండా చైతన్యవంతమైన భాగస్వాములుగా మహిళలు ఈ ఉద్యమానికి ఆకర్షితులయ్యారని జగ్మతి చెప్పారు. ప్రజా ఉద్యమాలలో, సామాజిక, మత సంబంధమైన సభల్లో భాగస్వాములైన చరిత్ర పంజాబ్ మహిళలకు ఉంది. అయితే హర్యానా మహిళల భాగస్వామ్యం ఒక అసాధారణమైన కొత్త విషయం. కొద్దిపాటి భూమి ఉన్న కుటుంబాలకు ఈ రైతు చట్టాలు కొత్త ప్రమాదాలను సృష్టించాయి. ఆ భూమిలో భాగాన్ని కోరుకున్న మహిళలు ఈ నూతన రైతు చట్టాలు, భూసేకరణ చట్టం కింద తమ భూములను కోల్పోతామనే భయాన్ని ఎదుర్కొన్నారని జగ్మతి పేర్కొన్నారు.

### అసంఖ్యాక ప్రతిబంధకాలు ...

ఢిల్లీలో వాతావరణ మార్పులు, మహిళలకు సంబంధించిన ఇతర సమస్యలు ఒక పెద్ద సవాల్ గా మారాయి. 'మేం ఢిల్లీ వెళ్ళినప్పుడు అంతా బహిరంగ ప్రదేశమే. మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం అతి పెద్ద సమస్య. మహిళల కోసం ప్రత్యేకంగా పబ్లిక్ మరుగుదొడ్లు లేవు. కొన్ని రోజుల పాటు ఇబ్బందులు ఎదుర్కొన్నాం. పంజాబ్ నుండి ప్రారంభమైనపుడు, హర్యానా లోని మేహమ్ సబ్జీ మండీ దగ్గర ఆగాం. భయంకరమైన చలి అయినప్పటికీ మేం మానసికంగా సిద్ధపడే ఉన్నాం. టిక్రీ దగ్గర ప్రదర్శన మొదలైనప్పుడు, మాకు అవసరమైన వస్తువులు సమకూర్చారు. కానీ, మునుపెన్నడూ ఎవ్వరూ చేయని విధంగా మాకు స్థానిక ప్రజల నుండి మద్దతు లభించింది. క్రమక్రమంగా తగిన విధంగా టెంట్లు, టాయిలెట్లు ఏర్పాటు చేసిన తరువాతే మేం నిద్ర పోయామని'' హరీందర్ బిందు చెప్పారు. భగత్ సింగ్ మేనకోడలు గుర్జీత్ కౌర్ డెబ్బై ఏళ్లకు పైబడిన వయసులోనూ రైతు నిరసనల న్నిట్లో పాల్గొన్నారు. ఏ రాజకీయ పార్టీకి చెందని ఆమె...అన్ని ప్రజాస్వామిక ఉద్యమాలలో పాల్గొంటారు. 'మనం సాధారణంగా గ్రామీణ మహిళలు నిరక్షరాస్యులని అనుకుంటాం. కానీ రైతు ఉద్యమం ద్వారా వారు ప్రజాస్వామ్యం అంటే ఏమిటో, ఎలా పోరాడాలో చూపించారు. వారు ఎంతో మానసిక పరిపక్వతతో, ధైర్యసాహసాలతో పోరాట పటిమను చూపించారు. తమ హక్కులను అర్థం చేసుకోవడమే కాదు. వాటి కోసం పోరాటం చేశారు. నేను హర్యానా నుండి వచ్చిన మహిళలను కలిశాను. వారు పంజాబ్ మహిళలను ఎంతగానో ప్రశంసించారు. వారి గ్రామాలకు వచ్చి, వారి కుటుంబీకులతో మాట్లాడమని మమ్ముల్ని అడిగారు. నేను వస్తానని చెప్పాను. కానీ రెండు మూడు రోజుల్లోనే, నిరసనలలో పాల్గొనేందుకు హర్యానా నుండి పెద్ద సంఖ్యలో మహిళలు వచ్చారు. ముసుగులు తొలగించి, రైతు చట్టాల గురించి తెలుసుకోడానికి ఆసక్తి చూపార'ని గుర్జీత్ కౌర్ చెప్పారు.

### హర్యానా మహిళలు ...

హర్యానా మహిళలు గడప దాటి రైతు ఉద్యమంలో పాల్గొనడం తమను ఆశ్చర్యానికి గురి చేసిందని...జగ్మతీ సంగ్వాన్, గుర్జీత్ కౌర్, జస్బీర్ కౌర్, హరీందర్ బిందు అన్నారు. మహిళల భాగస్వామ్యం రెండు రూపాల్లో జరిగింది. తమ కుటుంబం లోని పురుషులను పోరాటంలో పాల్గొనమని చెప్పి వ్యవసాయం, ఇంటి బాధ్యతలను భుజానికెత్తుకొన్న మహిళలున్నారు. వారి కుటుంబాలను ఎదిరించి రైతు నిరసనలలో పాల్గొన్న మహిళలున్నారు. నిరసన చేసే ప్రాంతాల్లో తమ పిల్లలతో సహా వచ్చిన మహిళలు వారికి ఆన్‌లైన్ తరగతులలో సహకరించారు. మిగతా సందర్భాల్లో పిల్లల వేదికకు సంబంధించిన విధుల్లో, భోజనశాల్లో వలంటీర్లుగా ఉద్యమ కొనసాగింపుకు సహాయపడ్డారు. ప్రభుత్వం నిరసనకారులను జాతి వ్యతిరేకులుగా, తీవ్రవా దులుగా ముద్ర వేసి వ్యతిరేక ప్రచారానికి పూను కున్న కారణంగా నిరసన చేస్తున్న ప్రాంతాలకు సమీపంలో ఉన్న వారు మహిళలకు టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు ఇచ్చేందుకు సంకోచించారు. హర్యానాకు చెందిన ఒక కుటుంబం తమ బాత్‌రూమ్ తెరవడం ద్వారా రైతు ఉద్యమానికి సహకరించింది. సంవత్సర కాలంపాటు జరిగిన సుదీర్ఘ రైతు ఉద్యమం అనేక మంది ప్రజల జీవితాలపై ప్రభావం చూపింది. రైతు చట్టాల రద్దు కోసం జరిగిన పోరాటంలో మహిళల భాగస్వామ్యం భారత మహిళా రైతులకు ఒక పెద్ద విజయం. పురుషులతో సమానంగా మహిళలు కూడా రైతులుగా సహకారం అందించారు. మహిళా సాధికారత గురించి అర్థం లేని గంభీరమైన ప్రకటనలు చేసిన విధంగా కాక, ప్రజాస్వామిక పద్ధతిలో ఒక వర్గ పోరాటం ద్వారా సాధించిన ఈ విజయం భిన్నమైనది.

## పర్యవసానం

సంపద ఆవును కట్టిపడేసి
ప్రజల మూతిగట్టి
దేశ పొదుగును వదలకుండా
కార్పొరేట్లకు పితుకుతుంటే
పేద, మధ్య తరగతి
ఉద్యోగ వర్గాలు
లేచీ లేవని లేగ దూడలై
కుములుతున్నాయిజి
లేవని లక్షణాన్ని
అవిటితనం అనుకున్నారేమో
పాలకుల లెక్కలేనితనం
చూరెక్కి వెక్కిరిస్తోంది
అక్కడా ఆగకుండా

పెట్రో చక్రంతో
ధరల మంటబెట్టి
చేతికి ఎముక లేకుండా
కలవాళ్ళకు వడ్డించే దొడ్డ దొరలు
బడుగులపైజి
మోయలేని భారాలు
మోపీ ... మోపీ
అందువల్ల రేగే గాయాలతో
జనాగ్రహం రగలకుండా
'సంక్షేమం లంచాన్ని
లేపనంగా పూస్తున్నారు
భారం ఘోరంగా మారి
మంటై మసి చేసే నాడు



మంటబెట్టిన వాడిని చూసి
ఎంత గొర్రె అనుకున్నా

ఎనుబోతై తిరగబడదా?
'పాల'క చక్రం విరిగి పోదా?

## 15న అయ్యప్ప పడిపూజ కార్యక్రమం

తాండూర్ ప్రజా పాలన :తాండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 15న అయ్యప్ప పడిపూజ కార్యక్రమం జరుగుతుందని తాండూరు శాసనసభ్యులు రోహిత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు సాయంత్రం 6 గంటల నుంచి జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు అయ్యప్ప పడి పూజా కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిపేందుకు భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఢిల్లీకి తరలి వెళ్లిన ఎం.ఎస్.ఎఫ్ నాయకులు



జగిత్యాల, డిసెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి): మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా ఇంచార్జ్ బెజ్జంకి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ దుమాల గంగరాం మాదిగ నాయకత్వంలో మంచిర్యాల రైల్వే స్టేషన్ నుండి రైళ్లలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. జగిత్యాల జిల్లాకు చెందిన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థులు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మాట్లాడుతూ డిసెంబర్ 14వ తేదిన జరుగుతున్న మాదిగ విద్యార్థుల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ బోనగిరి కిషన్ మాదిగ సురుగు శ్రీను జగన్ బొల్లే అనిల్ కట్కూరి కరుణాకర్ బిర్పూర్ యువసేన మండల ఇంఛార్జి మోతే సుధాకర్ మాదిగ తదితరులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



కొడిమ్యాల, డిసెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఎంపీపీ మెన్నెని స్వర్ణలత రాజనర్సింగరావు ఆకస్మికంగా తనికి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మేనేన్ని స్వర్ణలత రాజనర్సింగరావు మాట్లాడుతు కో.వ్యాక్సిన్ త్వరితగా మండలంలోని ప్రతి గ్రామ గ్రామాన 100% పూర్తయ్యేలా చూడాలని సూచించారు మరియు చికిత్స కోసం వచ్చిన పెసెంట్స్ కి మెరుగైన వైద్యం అందించాలని మరియు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లోని వసతుల వివరాలను అడిగి తెలుకున్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్ గారు మరియు డాక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిండు నూరేళ్లు జీవించాలి: వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 13 డిసెంబర్ ప్రజాపాలన : రాజ్యసభ సభ్యులు మరియు టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేశవరావు జన్మదినం సందర్భంగా సోమవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హైదరాబాద్ లోని ఆయన నివాసంలో వారిని కలిసి మొక్కను ఇచ్చి, శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పూర్తి ఆరోగ్యంతో సంపూర్ణ జీవితం గడపాలని ఆకాంక్షించారు.

## కలకోట గ్రామం లో సెమీ క్రిస్మస్ వేడుకలు

**యేసుక్రీస్తు పుట్టుక మానవాళికి రక్షణ మార్గము: పాస్టర్ సుందర్ రావు**



బోనకల్, డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి :యేసు క్రీస్తు పుట్టుక ద్వారా ఈ లోకములోనికి సంతోషము సమాధానము, చెరలో నుండి విముక్తి అంధకార సంబంధమైన లోకములో నుండి వెలుగు లోనికి నడిపింప బడతారని దైవజనులు యంగల సుందర రావు అన్నారు. మండలంలోని కలకోట తెలుగు బాప్టిస్ట్ చర్చిలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాక్యోపదేశం చేస్తూ ఏసుక్రీస్తు పుట్టుక ద్వారా మానవాళికి రక్షణ మార్గము సిద్ధపరచనై యున్నదని గుర్తు చేశారు. ప్రార్ధన అనంతరం సంఘములోని విశ్వాసులు క్యాండిల్ ర్యాలీ చేస్తూ భక్తిశ్రద్ధలు చాటుకున్నారు,చిన్నపిల్లల క్రైస్తవ పాటలకు వేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక దైవజనులు డాక్టర్ కత్తివిక్టర్ పాల్ జయపాల్, సదానంద్ పాల్,అనూషపాల్,సర్పంచ్ యంగల దయామణి,సంఘ పెద్ద యంగల జీవరత్నం, సాల్మన్,అమరయ్య,అచ్చయ్య,మాతంగి శ్రీను,గద్దల శేషరావు,జాన్,క్వయర్ టీం రాణి, ప్రమీల సభ్యులు,సంఘ కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు కృష్ణారావు, పెద్దపుల్లయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ఖమ్మం జిల్లా 26 వ మహాసభలను జయప్రదం చేయండి



ఎర్రుపాలెం డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఏఐఎస్ఎఫ్ మహాసభ లో భాగంగా విద్యారంగ సమూల మార్పు కై ఉద్యమ రూపకల్పనకు వేదిక గా ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు. నిర్వహించబోతుదినీ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్లి పేర్కొన్నారు. స్థానిక బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి కరపత్రాలు ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా 26వ మహాసభలు ఖమ్మం జిల్లా కేంద్రంలో ఖమ్మం సిటీ ఫంక్షన్ ఈనెల 20, 21 తేదీలలో జరుగుతున్నాయి, కావున ఈ మహాసభను జయప్రదం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యారంగ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని చెప్పినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చే ఏడు సంవత్సరాలు అవుతున్నా బ్రిటిష్ కాలం నాటి విద్యా విధానాలను కొనసాగిస్తు దుర్మార్గ మైన ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆవేదన వ్యక్తం చేశారు విద్యారంగాన్ని. విస్మరించి ముఖ్యమంత్రులు పరిపాలించిన గత ముఖ్యమంత్రులు కు పట్టిన గతే కేసీఆర్కు పడుతుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ప్రగతి భవన్ లో ఏసీ గదుల్లో కూర్చుని విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ విద్యార్థులకు కనీస వసతులు కల్పించలేని అసమర్థత ముఖ్యమంత్రికి పతనం తప్పదని హెచ్చరించారు. విద్యారంగంలో ప్రవేటు పెట్టుబడులను ఆహ్వానిస్తూ ప్రభుత్వ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు కేంద్రం తెరలేపిందని, పేదలు, మధ్యతరగతి వర్గాల పిల్లలకు విద్యను దూరంచేసే విదంగా కేంద్రం నిర్ణయాలు చేస్తోందన్నారు. కేంద్రం తీసుకువస్తున్న 2020 విద్యా విదానం ప్రభుత్వ విద్యను కనుమరుగు చేసేందుకేనని అన్నారు, విద్యార్ధులను ఆలోచింపచేసే లౌకిక, ప్రజాస్వామ్యం వంటి పదాలను తొలగించి విద్యా కాషాయీకరణ కు కేంద్రం కుట్ర చేస్తోందన్నారు. రైతన్నల శ్రమను కార్పోరేట్ శక్తులు, దళారీలకు దోచిపెట్టే విధంగా సాగు చట్టాలు, విద్యుత్ సంస్కరణ బిల్లులు తీసుకువచ్చారని విమర్శించారు. పేద, మధ్య తరగతి వర్గాలకు భారంగా మారిన ఇంధన, నిత్యావసర ధరలు అదుపుచేయడంలో పాలకులు విఫలం చెందారన్నారు. కార్మిక చట్టాలను సవరిస్తూ హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి, యువజనులను మోసం చేస్తూ పాలన సాగిస్తోందని, పోరాడి సాధించుకున్న తెలంగాణాలో నిరుద్యోగం రాజ్యమేలు తోందన్నారు. రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ విద్యాసంస్థలను మూసివేస్తూ మరోవైపు కార్పోరేట్ విద్యాసంస్థల ఏర్పాటుకు విచ్చల విడిగా అనుమతులిస్తూ పేద విద్యార్థులను విద్యకు దూరంచేసే కుట్రలు చేస్తోందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యతిరేక విధానాలను మానుకొని ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి చర్యలు తీసుకోవాలని అన్నారు లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో %ూ×ాఖీ% ఎర్రుపాలెం మండల నాయకులు నాగబోయిన సాయికుమార్ బిమల హర్షవర్ధన్ కుసుమ రాజు వెంకటేష్ ముల్లంగి బోస్ ఉపేందర్ రాధా కృష్ణ స్వాతి సరిత హరిణి మౌనిక వేదన కీర్తి దీప్తి జ్యోతి కావ్య నవ్య తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ ఇచ్చిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుదాం: మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ బ్యూరో 13 డిసెంబర్ ప్రజాపాలన : సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్, డిసిసి అధ్యక్షుడు టి.రాంమోహన్ రెడ్డి ల సమక్షంలో మోమిన్పేట్ మండలానికి చెందిన టిఆర్ఎస్, టిడిపి, వైసిపి పార్టీలకు చెందిన కార్యకర్తలు హస్తం గూటికి చేరారు. మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని భరోసా కల్పించారు. వివిధ పార్టీల నుండి వచ్చి చేరిన ఏ కార్యకర్తను చిన్నచూపు చూడమని హామీ ఇచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం పని చేసే కార్యకర్తలకు పార్టీ పదవులు కూడా ఇస్తామని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసే మోసాలను ప్రతి ఇంటికి వెళ్ళి వివరించాలని సూచించారు. మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని సిఎం కేసిఆర్ చెప్పిన మాటలు వట్టి బూటకమని విమర్శించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు 3 ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇలా ఎన్నో హామీలు ఇచ్చిన కేసీఆర్ ఒక్కటి కూడా నెరవేర్చలేదని దెప్పిపొడిచారు. భూ కబ్జాలు, ఎర్ర మట్టి గుట్టలు, రాళ్ళ గుట్టలు టిఆర్ఎస్ పాలనలో కనుమరుగయ్యాయని విమర్శించారు. 90 శాతం మైనారిటీలు కష్టాల ఊబిలో కూరుకపోయారని చెప్పారు. మోమిన్పేట్ మండలం నుండి కనీసం 1000 ఓట్లు ఆధిక్యత ఇస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు కలో?డ నర్సిములు పార్టీ నియమాలకు కట్టుబడి పని చేస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు రత్నారెడ్డి, జడ్పిటిసి మాజీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, సిరాజ్, రఘుపతి రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, మోమిన్పేట్ మండల అధ్యక్షుడు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇనగాలి గ్రామంలో రైతు అవగాహన సదస్సు లో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారిని మండల పార్టీ విజయ నిర్మల



ఎర్రుపాలెం డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని ఇనగాలి గ్రామంలో యాసంగి లో వరి కి బదులుగా ఆరుతడి



పంటల సాగు చేసుకోవాల్సిందిగా గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారిణి ముండ్ల పాటి విజయనిర్మల తెలియజేయడం జరిగింది. భారతీయ ఆహార సంస్థ యాసంగి లో పండించే వడ్లను కొనుగోలు చేయడం లేదు, కావున ఈ సంవత్సరము కొనుగోలు కేంద్రాలు ఉండవు కాబట్టి రైతులందరూ ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి. మినుము:– సాధారణంగా వానాకాలం వరి కోత అనంతరం మిరప పంట సాగు తగు సత్ఫలితాలు ఇస్తుంది. తేమను పట్టి ఉంచే అన్ని రకాల నేలలు అనుకూలం. బరువు నేలలు అత్యంత శ్రేయస్కరం. నవంబర్ 15 నుండి డిసెంబరు 15 వరకు వరి మా గాను లలో మినుములు సాగు చేయవచ్చు. ఎకరాకు 6 నుండి 7 కేజీల విత్తనం అవసరం అవుతుంది. అనువైన రకాలు %జూబ –31, శ్రీజూస్త్ర% – 752, ఎల్బిజి 787 రకాలు మంచి దిగుబడినిస్తాయి. సమగ్ర యాజమాన్య పద్ధతులు ద్వారా ఎకరాకు నాలుగు నుంచి ఎనిమిది కింటాలు దిగుబడి సాధించవచ్చు.

పెసర:– తేమను పట్టి ఉంచే అన్ని రకాల నేలలు అనుకూలం. నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 వరకు సాగుకు అనుకూలం. అనువైన రకాలు ఎంజి జి 295, ఎంజిజి 347 వంటి రకాలు మంచి దిగుబడినిస్తాయి. ఎకరాకు 6 నుంచి 8 కేజీల విత్తనాలను అవసరమవుతుంది.

శనగ:– బరువైన నల్లరేగడి భూముల్లో మంచి దిగుబడినిస్తాయి. నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 వరకు ఓ సాగు చేసుకోవచ్చు. జేజి 11, నంద్యాల శనగ 47, జెజి 131 రకాలు మంచి దిగుబడినిస్తాయి. కాబూలి రకాలు: శ్వేత, నంద్యాల శనగ 810 వంటివి సాగు చేయవచ్చు. సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భూసార పరీక్షల ఫలితాలు ఆధారంగా పంట మార్పిడి చేసుకోవడం వల్ల రైతుల ఆదాయం పెంచుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కొండూరు విజయభాస్కర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు బాలకృష్ణ, జిష్ణు, గ్రామ సర్పంచ్ ఎర్రమల వెంకటరెడ్డి, సొసైటీ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ పొట్ట పింజర నరసింహయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొట్ట పింజర చిట్టిబాబు, గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షులు రత్నా రెడ్డి, మండల రైతు బంధు సమితి సభ్యులు పుల్లారెడ్డి మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్సీ ఎస్టీ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**బంట్వారం జడ్పిటిసి సంతోషరాజు**



వికారాబాద్ బ్యూరో 13 డిసెంబర్ ప్రజాపాలన : ఎస్సీ ఎస్టీ నిధులతో ఎస్సీ కాలనీలు అభివృద్ధికి కృషి చేస్తున్నామని బంట్వారం జెడ్పీటీసీ సభ్యురాలు కొటపల్లి సంతోష రాజు అన్నారు. సోమవారం తోర్మామిడి గ్రామంలో 15 వ ఫైనాన్స్ నుంచి ఎస్సీ ఎస్టీ 8 లక్షలు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో 3 లక్షలతో మురికి వాడల నిర్మాణం కోసం ఉపయోగిస్తూన్నామని జెడ్పీటీసీ సంతోష రాజు అన్నారు. ఎస్సీ కాలనీలో సైడ్ డ్రైన్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని నా దృష్టికి తీసుకొని రావడంతో ఎన్నో ఏండ్లు గా ఈ సమస్య వుండడంతో వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా శిలాఫలకం ప్రారంభం జరిగిందని పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ తో కలిసి పనులను ప్రారంభించడం జరిగింది అని జెడ్పీటీసీ సభ్యురాలు కొటపల్లి సంతోష రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఖదీర్, యూసఫ్ స్థానిక నాయకులు రాజు, మహిపాల్ రెడ్డి,ఇబ్రహీం,సీమన్,బల్వంత్ రెడ్డి మరియు గ్రామ సిబ్బంది ప్రసాద్, ఏషబ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఏ ఐ వై ఎఫ్ జిల్లా మహాసభలు విజయవంతం చేయండి



యాదాద్రి డిసెంబర్ 13 వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య– ఏఐవైఎఫ్ కరపత్రం ఆవిష్కరణ ఈనెల 18 న కె అర్ భవనం మైత్యూర్ లో జరుగు అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా మహ సభలు విజయవంతం చెయ్యాలి అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగాల నోటిఫికేషన్ ఊసేత్తడం లేదు కెసిఆర్ ప్రభుత్వం 2018 అసెంబ్లీ ఎన్నికలలో నిరుద్యోగ భృతి ఇస్తానని హామీచ్చారు.నేటికి అమలు నోచుకోవడం లేదు రాష్ట్రంలో దాదాపు 50 లక్షల వరకు నిరుద్యోగులు ఉన్నారు. ఉద్యోగాల నోటిఫికేషన్ కై ఎదురు చూస్తున్నారు కాని, ప్రభుత్వం మౌనవృతం వహిస్తుందని,అటు ఉద్యోగ నియామకాలు లేక ఇటు ప్రభుత్వం ఇస్తానన్న భృతి ఇవ్వక నిరుత్సాహనికి గురవుతున్నారని,అవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చెయ్యాలని లేని పక్షంలో తిరుగుబాటు తప్పదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి పోలేపాక యాదయ్య,ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, ఏఐవైఎఫ్ మండల నాయకులు నీల మత్స్యగిరి, కందుల వెంకటెషం,కొల్లూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు టీకా వేయించుకోవాలి



యాదాద్రి డిసెంబర్ 13 వలిగొండ ప్రజా ప్రతినిధులు మండల పరిధిలోని ఐకెపి సెంటర్స్ లింగరాజు పల్లి గ్రామంలో కోవిడ్ వ్యాక్సిన్ టీకాలు సోమవారం ప్రభుత్వ వైద్య అధికారులు డాక్టర్ సుమన్ కళ్యాణ్ డాక్టర్ పవన్ ఆదేశాల మేరకు వాక్సిన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దిగా వేయించుకోవాలని, ప్రజలకు తర్డు వేవు ఓమిక్రాన్ గురించి మాస్క్ దరించి సోషల్ డిస్టెన్స్ పాటించమని అవగాహన కల్పించారు. సువర్ణ హెల్త్ సూపెర్వైజర్ శ్రీలక్మి,సిస్టర్ సత్యవతి,ఆశ మరియ పి హెచ్ సి ని డాక్టర్ ప్రశాంత్,ప్రోగ్రామ్ ఆఫీసర్. సత్యనారాయణ,హెల్త్ ఏడ్యూకెటర్ పి హెచ్ సి ని సందర్శించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.సంతోష్ కుమార్,ఏపి ఎం ఓ హెన్నా మని,స్టాఫ్నర్స్ ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## జైభారత సైనిక త్రివిధ దళాధిపతి కి ప్రగాఢ శ్రద్ధాంజలి



కొడిమ్యాల, డిసెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఇటీవల విమాన ప్రమాదంలో చనిపోయిన భరతమాత ముద్దబిడ్డ, యుద్ధ వీరుడు,భారత త్రివి ధ దళాధిపతి భిపిన్ రావత్, తన భార్య, 13 మంది సైనికుల అకాల మరణానికి చింతిస్తూ స్థానిక నాచుపల్లి గ్రామం పంచాయతీ అధ్వర్యంలో ఒక నిమిషం మౌనం పాటించి,ప్రగాఢ సానుభూతి తెలిపి శ్రద్ధాంజలి ఘటిచారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భిపిన్ రావత్ అకాల మరణం దేశానికి తీరనిలోటు అని ఆయన జీవితాంతం సైనిక ఉద్యోగంలో ఉండి దేశ రక్షణలో జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగశీలి అని ఆయన చేసిన సేవలు సదా చిరస్మరణీయం అని తెలుపుతూ వారి ఆత్మ శాంతించాలని ఆ భగవంతున్ని కోరుతున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో అంబటి తిరుమలేష్ గాజుల నరేష్ గౌడ్ పిట్టల శ్రీనివాస్ పసునూరి మురళి ఆకునూరి ధర్మరాజు ఆకునూరు తిరుపతి దొంతర వేని నరసయ్య తదితరులు లు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని ఆరబెట్టి కేంద్రాలకు తీసుకురావాలి..: జడ్పీటీసీ దిరిశాల ప్రమీల



తల్లాడ, డిసెంబర్ 13 (ప్రజా పాలన న్యూస్): మండలంలోని రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టినా తర్వాతనే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తల్లాడ జడ్పీటీసీ సభ్యురాలు దిరిశాల ప్రమీల సూచించారు. సోమవారం మండలంలోని బసవపురం గ్రామంలో ఆమె దాన్యం కొనుగోలు కేంద్రాన్ని టిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తేమశాతాన్ని గమనించారు. రైతులు ప్రభుత్వ నిబంధనలతో వడ్లను తీసుకొచ్చి మద్దతు ధరతో అమ్మకాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టిఆర్ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసు రావు, రైతు సమన్వయ సమితి నాయకులు, రైతులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## మధిర మండలం టీఎన్జీవోస్ నూతన కార్యవర్గం ఎన్నిక



మధిర డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మండలం టి ఎన్ జీ వోస్ యూనిట్ కమిటీ ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు స్థానిక ఎం ఆర్ ఓ ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఎన్నికల అధికారిగా కె రాజేష్ మండల రెవెన్యూ అధికారి, టీఎన్జీవోస్ జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ అఫ్జల్ హసన్, టీఎన్జీవోస్ నాయకులు నందగిరి శ్రీను, మజీద్, జ్యోతి, కరమేసింగ్, అనుదీప్, ప్రసాద్, ఆధ్వర్యంలో "అధ్యక్షుడిగా" "జన్ను సుదర్శన్," "ఉపాధ్యక్షుడిగా" షేక్ యాకూబ్ పాషా, "కార్యదర్శిగా" ఎడ్ల మల్లారెడ్డి, "కోశాధికారిగా" గద్దల రజినీకాంత్, "జాయింట్ సెక్రెటరీ" బేరీ ధన లక్ష్మి, "ఆర్గనైజింగ్ సెక్రటరీ" కన్నెబోయిన రాంప్రసాద్, "పబ్లిక్ సెక్రెటరీ" బొడ్డు జగదీష్ కుమార్, "ఈసీ మెంబర్స్" కుమ్మరి కుంట్ల శ్రీకాంత్, పిటి కిరణ్, పద్మావతి జోత్స్నాఅసోసియేటెడ్ ప్రెసిడెంట్": వై లక్ష్మణరావు, "వైస్ ప్రెసిడెంట్స్" కే రాము, ఏ శ్రీనివాసరావు, లంకా కొండయ్య, "జాయింట్ సెక్రెటరిస్"బీ వి గోపాల్ రావు ఎస్ నాగేశ్వరరావు, "స్పోర్ట్స్ సెక్రెటరీ": డి కమల, "ఆఫీస్ సెక్రెటరీ": టి రోజా లను పూర్తి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికైన నూతన కార్యవర్గానికి జిల్లా కమిటీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మధిర మండల యూనిట్ అధ్యక్షుడు సుదర్శన్ మాట్లాడుతూ సంఘమును బలోపేతం చేయడం నా వంతు కృషి చేస్తానని తెలిపారు,

# కాశీ అభివృద్ధి పనులపై శ్రీ దుబ్బరాజన్న ఆలయంలో బీజేపీ ప్రత్యేక పూజలు...



సారంగాపూర్, డిసెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ డబ్బా రాజేశ్వర స్వామి దేవస్థానంలో బీజేపీ సారంగాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో దివ్య కాశీ భవ్య కాశీ కార్యక్రమంలో భాగంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాశీ సుందరీకరణ మరియు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా తెలంగాణలో అత్యంత ప్రసిద్ధి పొందిన పుణ్యక్షేత్రం శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజేవైయం మండల అధ్యక్షులు దీటి వెంకటేష్ ఉపాధ్యక్షుడు హరీష్ తేలు నరేష్ నీలి నరేష్ ఆకుల పోచన్న పత్తి సంతోష్ రాజు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి,టీఆరెస్ ఇద్దరు తోడు దొంగలే

**టి.పి.సి.సి నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల,డిసెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి): వరి ధాన్యం కొనుగోలు చేయడం లో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రము లోని టీఆరెస్ ప్రభుత్వం తోడు దొంగ లై రైతు లను మోసం చేస్తున్న విషయం మరిచి స్థానిక పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ రాష్ట్ర ప్రభుత్వం ను విమర్శించడం స్థానిక టీఆరెస్ ఎమ్మెల్యే బిజెపి ని విమర్శించడం ఇద్దరు కూడబల్కొని రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆరోపించారు.సోమవారం రోజున స్థానిక పత్రికా విలేకరుల తో మాట్లాడుచు గత పార్లమెంట్ ఎన్నికల్లో అరవింద్ రైతులకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని తనను నిజామాబాదు ఎంపీ గా గెలిపిస్తే కేవలం ఐదు రోజుల్లోనే పసుపు బోర్డు తీసుకో స్తానని బాండ్ పేపర్ రాసి ఇచ్చిన అరవింద్ నేటికీ పసుపు బోర్డు ఎందుకు తెలీదు పసుపు కు మద్దత్తు ధర ఎందుకు తేలేదు అని జువ్వాడి కృష్ణారావు నిలదీశారు అలాగే మూత పడ్డ నిజాం చక్కెర కర్మాగారం ప్రభుత్వరంగంలో నడుపుతమని ఒకవేళ ప్రభుత్వం నడపటం కాదంటే తాను స్వంత నిధులు ఖర్చు పెట్టిఅయినా ఫ్యాక్టరీ నడుపుతనని హామీలు ఇచ్చిన అరవింద్ ఎందుకు ఫ్యాక్టరీ ప్రారంబించ లేదని ప్రశ్నించరు కాంగ్రెస్ పార్టీ గత 60సంవత్సరాలకాలం లో ఏరోజుకూడా రైతు లకు ధాన్యం తో పాటు ఇతర పంటలకొనుగోలు విషయం లో ఏఇబ్బంది కలగకుండా ఎఫ్ సి ఐ ద్వారా కొనుగోలు చేసిందని వరికీ మద్దత్తు ధర పైన 100రూపాయలు బోనస్ కూడా ఇచ్చామని కృష్ణారావు గుర్తు చేశారు మార్క్ ఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు చేయకుండా రైతులు నష్టపోయేల ఎందుకు వ్యవహరి స్తున్నారో ధర్మపురి అరవింద్ ప్రజలకు చెప్పాలని కృష్ణారావు సూటిగా ప్రశ్నించారురా రైస్ అని బాయ్ల్డ్ రైస్ అని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న రాని కృష్ణారావు అన్నారు 2014సంవత్సరమ్ లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్రమోడీ దేశం లో బిజెపి కి అధికారం ఇస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగలు ఇస్తాం అని హామీలు ఇచ్చారనిఏడు సంవత్సరాలనుండి దేశం లో 14కోట్ల ఉద్యోగలు ఎక్కడ ఇచ్చారో చెప్పాలని అలాగే రాష్ట్రము లో టీఆరెస్ పార్టీ అధికారం లోకి వస్తే ఇంటికి ఒక్కఉద్యోగం ఇస్తాం అని కేసీఆర్ హామీలు ఇచ్చారని మరి ఆ ఉద్యోగలు ఏమయ్యా యని జువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు దేశం లోని కాంగ్రెస్ పాలిత రాష్టాల్లో మాదిరిగా రైతులు పండించి న అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తుఉ లకు బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని కృష్ణారావు డిమాండ్ చేశారు.

## త్వరలో జిల్లాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం కేసీఆర్



జగిత్యాల, డిసెంబర్, 13 ( ప్రజాపాలన ప్రతినిధి): జిల్లాలో త్వరలో సీఎం కేసీఆర్ పర్యటన ఉండే నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి.రవి, ఎస్పీ సింధూశర్మ పరిశీలించినారు. జిల్లా లో నూతనంగా నిర్మించబడిన సమీకృత కలెక్టరేట్ , మాతా శిశు ఆస్పత్రి, మెడికల్ కాలేజ్, టి.ఆర్.ఎస్. పార్టీ భవనాల ప్రారంభోత్సవ%ు% శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్యమంత్రి పర్యటన చేసే అవకాశం ఉన్నందున ఈ పర్యటన సందర్భముగా నిర్మాణ పనులు హెలిప్యాడ్ మరియు మోతే ప్రాంతంలో పబ్లిక్ మీటింగ్ ప్రదేశాలను పరిశీలించారు. నూతన కలెక్టరేట్ భవనం లో మరియు సిఎం పర్యటించే ప్రదేశాల చుట్టూ మొత్తం పచ్చదనంతో, అనవసరపు చెట్ల పొదలను తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్పీ సింధుశర్మ, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ జె. అరుణశ్రీ, జగిత్యాల ఆర్డిఓ ఆర్.డి. మాదురి, ఆర్%ు%బి ఈఈ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల %ు% పోలీస్ అధికారులు, తహసీల్ధార్ పాల్గోన్నారు.

## తేమశాతాన్ని పరిశీలించిన చైర్మన్ నరసింహారావు..



తల్లాడ, డిసెంబర్ 13 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని కలకొడిమ సహకార సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈఓ గీతాశ్రీ ద్వారా వడ్ల తేమశాతాన్ని పరిశీలించారు. అనంతరం చైర్మన్ నరసింహారావు మాట్లాడుతూ రైతులు తేమశాతాన్ని తక్కువగా ఉన్నవాటిని తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా మట్టిపెళ్లలు, దుమ్ము లేకుండా తీసుకొస్తే ప్రభుత్వం నిర్ణయించిన ధర వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కలకోడిమ సొసైటీ సీఈఓ రామ్ కీ రాజు, రైతులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు లో జిల్లా విద్యాశాఖాధికారి ఆకస్మికంగా తనిఖీ



యాదాద్రి భువనగిరి జిల్లా 13 డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి:స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి కానుగుల నరసింహ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అలాగే పాఠశాల రికార్డులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎన్ సి సి విభాగాన్ని పరిశీలించి ఎన్ సి సి గురించి, దాని పని విధానం గురించి దూడల వెంకటేశ్ తో పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎన్సిసి కోటాలో ఐఐఐటీ సీట్లు పొందిన విద్యార్థుల గురించి అడిగి తెలుసుకొని విద్యార్థులను మరియు దూడల వెంకటేశ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ నారాయణ, మండల విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ, ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్, ఉపాధ్యాయులు శ్యామసుందరి, యోగేశ్వరరావు హరినాథ్ రెడ్డి, మంద సోమరాజు, ఖాజా అలీ, సాంబశివ, నవీన్ కుమార్, సత్యనారాయణ, మురళి, రవి, వేణు, లక్ష్మమ్మ, స్వర్ణలత, విజయలక్ష్మి, కవిత, మీరా, సి ఆర్ పి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



ఇబ్రహీంపట్నం, డిసెంబర్13 (ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామ గోదావరి నది నుండి ఏలాంటి ప్రభుత్వ అనుమతీ లేకుండా. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఆర్ఐ భూమేష్ ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించి పట్టుకోవడం జరిగింది సేపు కస్టడీ నిమిత్తం.ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు అనంతరం ఆర్ఐ భూమేష్ మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తే భారీ మొత్తంలో జరిమానాలు విధించడమే కాకుండా ట్రాక్టర్లు సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు దిలీప్, రాజు, నర్సయ్య లు పాల్గొన్నారు.

## ఘనంగా విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు



వెల్గటూర్, డిసెంబర్ 13 (ప్రజా పాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండల కేంద్రము కోటిలింగాల కమాన్ వద్ద నటుడు విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు సోమవారం రోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జగిత్యాల్ భువన బ్లడ్ బ్యాంక్ చెందిన పాండురంగ విఠల్, టెక్నీషియన్ రమణ, మాజీద్, వెంకటేష్, వారు విక్టరీ వెంకటేష్ అభిమానులు, యువకులను నుండి రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, ఉపసర్పంచ్ గుండేటి సందీప్ రెడ్డి, మాజీ సర్పంచ్ గాజుల సతీష్, వీరాభిమాని మాదాసు మారుతి, తె.రా.స నాయకులు రాందేవ్ కోటయ్య, కస్తూరి వినోద్, తాటి నాగరాజు గాజుల సుమన్, ఎనగందుల చందు, గాజుల శ్రీనివాస్, ఉప్పులేటి శ్రీనివాస్ పుట్టపాక తిరుపతి, బండమీది రమేష్, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ శిబిరంలో 15 మంది రక్తదానం చేశారు రక్తదానం చేసిన వారికి నిర్వాహకులు పండ్లు, త్రాగునీరు, పోషక ఆహార పదార్థాలు అందించారు. నిర్వాహకులను పలువురు అభినందించారు.

## రోడ్ల తనిఖీ



హైదరాబాద్ 13 డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాన మంత్రి గ్రామీణ నడక్ యోజన పథకం కింద మంజూరైన రోడ్ల ను ఆందోల్ డివిజన్ పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజయ్య తాల్కా తనిఖీ చేశారు. వట్పల్లి మండలం లోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి లోక్ నాయక్ తాండా వయా వట్పల్లి దుద్యాల రోడ్డు ను తనిఖీ చేయడం జరిగింది. వట్పల్లి గ్రామంలో వేసిన సిమెంట్ రోడ్డు మరియు మురికి కాలువ నిర్మాణం పనిని పరిశీలించారు. మిగిలిన బిటి రోడ్డు పనిని సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఆందోల్ పంచాయతి రాజ్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రావూరి రామారావు, వీరారెడ్డి మరియు అసిస్టెంట్ ఇంజనీర్ కోటయ్య తదితరులు వెంట ఉన్నారు.

## గొర్రెల మందపై కుక్కల దాడి లో 12 గొర్రెలు మృత్యువాత



కోరుట్ల,డిసెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలంలోని జోగన్ పల్లి గ్రామం లో ఆదివారం రోజున రాత్రి సమయంలో జోగన్ పల్లి గ్రామనికి చెందిన పంచతి మల్లయ్య గొర్ల దొండి లో వున్న గొర్ల మందపై కుక్కలు దాడి చేశాయి.దాడిలో 12 గోర్లు అక్కడికక్కడే మృతి చెందాయి.సుమారు 80 వేల రూపాయలు నష్టం జరిగిందని మల్లయ్య వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని పంచతి మల్లయ్య వేడుకున్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## అ ఆలు

చెరువులో ఈత కొట్టాలని, మా అన్న, నేను, బూస పెదలింగం, బూస చిన్న లింగం, ఆనందం, మ్యానపురి రాజనరసింహం తదితరులం కలిసి చెరువు స్నానాలకు వెళ్లేవాళ్ళం. మా ఇంటి బావిలో మంచినీరే. కాని చాలా మంది బావుల్లో ఉప్పునీరు. దాంతో వాళ్ళు తప్పనిసరిగా చెరువుకు బయల్దేరే వాళ్లు. నా స్నేహితులతో నేను కూడా మోతె చెరువుకు బయల్దేరేవాన్ని. ఈత నేర్చుకోవడం కోసం ఎండిన సొరకాయ బుర్ర వీపుకు కట్టుకొని ఈదులాడేవాన్ని. ఈత కొడుతున్నప్పుడు చెరువు నిండా నీళ్లు అంతులేని, దరిలేని సముద్రంలా కనబడి భయమయ్యేది. సొరకాయ బుర్రతో ఈత వచ్చేసిందని సొరకాయ బుర్ర వదిలేసి స్నానానికి వెళ్లే వాన్ని. కొంతలోతుకు ఈత కొట్టిన తరువాత అయోమయం అయ్యింది. చుట్టూ నీళ్లు చూసి భయం వేసింది. అటుపక్క, ఇటు పక్క అందరూ ఈత కొడుతుంటే నీటి అలలు మీద పడ్డాయి. అలలతో శ్వాస ఎగశ్వాసగా మారింది. దమ్మొచ్చింది. తల తిప్పింది. అయోమయం అయి భయంతో నీళ్లు మింగాను. చేతులు ఆడలేదు. అదిగో మునుగుతున్నాడు అంటూ కొందరు కేకలు వేసి నన్ను లాగి ఒడ్డుకు తీసుకొని వచ్చారు. కొన్ని నీళ్లు కక్కించారు. అలా నీళ్ల గండం నుండి బయటపడ్డాను. ఆ తరువాత నీళ్ల భయం పోయాక ఈ చెరువు అంతు చూద్దామని నేను, ఉప్పలంచ శంకర్, మ్యానపురి రాజనర్సయ్య పోటీ పడి ఈ కొస నుండి ఆ కొసకు ఈ ఒడ్డు నుండి అవతలి ఒడ్డుకు ఈత కొడుతూ నీళ్లపై వెల్లికల తేలియాడుతూ గంటల తరబడి ఎన్నో సార్లు గడిపాము. దాంతో చెరువు భయం, నీళ్ల భయం పోయింది.

చెరువు కట్టవెంట సీతాఫలాల చెట్లుండేవి. కాలకృత్యాల కోసం ఆ చెట్ల వెంట వెళ్లి కాయలు కనబడ్డవి తెంపుకొచ్చే వాళ్లం. ఇంటికి తెచ్చి మొక్కజొన్న బూరులో మాగబెట్టే వాళ్లం. ఒకట్రెండు కాయలను కాల్చుకొని తినే వాళ్లు. చెరువుకు వెళ్లేటప్పుడు పొలాలకు వెళ్లే నీళ్ల కాల్వల్లో ఎంగ్రిక్కాయలు, పాపెరకూనలు, నీరుకట్టె పాములు కనబడుతుండేవి. కాళ్లవెంట తగులు తుండేవి. వాటిని చూస్తే భయమయ్యేది. ఎంగ్రిక్కాయలను కర్రతో దొరకబట్టి ఒడ్డుకు విసిరి కొట్టి చంపి కాల్చుకొని తినేవాళ్లు. నాకు అవి అంత రుచిగా అనిపించలేదు. ఒకసారి నీరుకట్టే పాము కాలుకు చుట్టుకుంది. బిగ్గరగా అరిచాను. ఎవరో కాలు నుండి విడిపించారు. అప్పటి నుండి నీళ్లు దాటేటప్పుడు నీళ్లలో నడిచేటప్పుడు చాలా జాగ్రత్తగా కిందికి చూసుకుంటూ నడిచేవాడిని.

చెరువులో మునిగిన విషయం నేను అమ్మకు చెప్పలేదు. అన్నను అమ్మకు చెప్పవద్దని బతిమిలాడాను. అయినా ఎవరో దోస్తులు చెప్పినట్టున్నారు. అమ్మ నాలుగు అంటించింది. ఆ తరువాత ఏడ్చింది. పుట్టి బుద్ధి ఎరుగకముందే అయ్యని పోగొట్టుకున్నావు. కండ్లల్ల వత్తిలేసుకొని సాదుతున్న అంటూ ఏడుస్తూ వల్లించేది. అమ్మ ఏడ్చినప్పుడల్లా ఎందుకో భయమయ్యేది. ఏదో ప్రపంచమంతా చీకటైనట్లు అన్పించేది. అందుకని అమ్మ ఏడవకుండా అమ్మ చెప్పిన పనల్లా చేస్తుండేవాడిని.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# నవ్య ఫౌండేషన్ పది సంవత్సరాలు పూర్తి కావడంతో సంబరాలు




ఇబ్రహీంపట్నం డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నంలో నవ్య ఫౌండేషన్ స్థాపించి నేటికి పదేళ్లు. నవ్య ఫౌండేషన్ 10 వ వార్షికోత్సవం సందర్భంగా ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ మదుపు వేణుగోపాల్ రావు ఇబ్రహీంపట్నం లోని వి.కె ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముందుగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై ముందుగా నవ్య ఫౌండేషన్ చైర్మన్ శ్రీ రమ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పదేళ్ల కిందట నవ్య ఫౌండేషన్ సంస్థను ఏర్పాటు చేసి వేలాది మంది యువతకు పలు రంగాలలో శిక్షణ ఇనస్తా సామాజ సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు నవ్య ఫౌండేషన్ చైర్మన్ శ్రీ రమ్య, జనరల్ సెక్రెటరీ వేణుగోపాలరావు లను అభినందించారు. ఇక ముందు ముందు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తాము నిర్ధారించుకున్న కర్తవ్యాన్ని పూర్తి చేయాలని కోరారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు మేధా ఇంగ్లీష్ ఇనిస్టిట్యూట్ అధినేత చిరంజీవి తో ఈ నెలలో స్పోకెన్ ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్స్ , జాబ్ స్కిల్ డెవలప్మెంట్ తదితర కోర్సులలో శిక్షణ ఇవ్వడానికి ఒప్పుకుని హాజరైనందుకు ఆయనను అభినందించారు. అనంతరం నవ్య ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూస్తున్నామని ఒక స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పది సంవత్సరాలలో ఇంత చేశారంటే ముందు ముందు ఎన్నో కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేస్తారని భరోసా కలుగుతుందని మా తరపున మేము సహకరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం సంస్థ జనరల్ సెక్రెటరీ వేణుగోపాలరావు మాట్లాడుతూ పది సంవత్సరాల్లో సాధించిన విజయాలు భవిష్యత్తులో చేయవలసిన కార్యక్రమాలు గూర్చి ఎమ్మెల్యేకు వివరించారు. ఫౌండేషన్ స్లాబ్ దగ్గరనుండి ఎన్నో ఆటంకాలు ప్రతిబంధకాలు ఎదురైనా పేద విద్యార్థులకు యువతకు శిక్షణ ఇస్తూ ముందుకు సాగుతున్నామని, అదేవిధంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి ఇంగ్లీషు అవసరమవుతుందని స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ ఈ నెలలో మొదలు పెడుతున్నా మని అందులో భాగంగానే మేధా ఇంగ్లీష్ ఇన్స్టిట్యూట్ అధినేత చిరంజీవి గారిని ఒప్పించామని తెలిపారు. ప్రతి ఒక్క మహిళ,యువత ఎవరిపై ఆధారపడకుండా తన కాళ్లమీద తాను నిలబడే విధంగా శిక్షణ ఇచ్చి ఆత్మగౌరవంతో జీవించే విధంగా అనేకమంది సహకారంతో ప్రజలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. గతంలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ల ప్రధానం, ఇటీవల పలు స్కూళ్లలో అంబేద్కర్ చరిత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి పాఠశాలకు తొమ్మిది మంది చొప్పున ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించడం జరిగిందని వేణుగోపాల్ రావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, కౌన్సిలర్లు సునీత వెంకట్ రెడ్డి, పి. శంకరయ్య, మేధా ఇంగ్లీష్ ఇన్స్టిట్యూట్ అధినేత చిరంజీవి, ఎస్సై నాగేందర్ , సంస్థ ఆర్గనైజర్లు పి. మహేందర్ , మాజీ కౌన్సిలర్ జ్యోతి , అబేద , నస్రీన్, గుంటి జ్యోతి, మహేష్ మహారాజ్, ఉదయ్, తాళ్ల మహేష్, శశిధరప్ప, ముజకిర్, వనమల రవీందర్ , విద్యా కమిటీ బుగ్గయ్య, జంగయ్య, సోమయ్య, శివరాజ్, రంజిత్ కుమార్, హర్షిత్ కుమార్ పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాల్లో అధ్వానంగా ఆర్ అండ్ బి రహదారులు



మధిర డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి :మధిర నియోజకవర్గ పరిధిలో మండల గ్రామ పరిధిలోప్రమాదాలకు గురి అవుతున్న వాహనదారులులిమధిర డివిజన్లో రహదారులు భవనాల శాఖకు సంబంధించిన అనేక రహదారులు గుంతలమయంగా మారాయి. ప్రధాన రహదారులపై సైతం భారీ స్థాయిలో గుంతలు ఏర్పడటంతో అనేక సార్లు ప్రమాదాలు జరిగి కొందరు మృత్యువాత గురికాగా మరికొందరు తీవ్రగాయాలతో బయట పడ్డారు. మధిర వైరా ప్రధాన రహదారిపై ఆత్కూరు సమీపంలో అడుగు లోతులో గుంతలు ఏర్పడి అనేక ప్రమాదాలు జరిగాయి. ఇదే రహదారిపై బోనకల్లు మండలం మండలం కలకోట బ్రాహ్మణపల్లి గ్రామాల వద్ద అనేక సంవత్సరాలుగా గుంతల ఏర్పడి ప్రమాదాలు జరిగాయి. అయినా కూడా ఆర్ అండ్ బీ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. కొద్దికాలం క్రితం రహదారిపై మట్టితో మరమ్మతులు చేపట్టగా ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి కొట్టుకొని కాకపోవడంతో మళ్ళీ కొత్తగా గుంతలు ఏర్పడ్డాయి. ఇది ఇలా ఉండగా గ్రామాలకు వెళ్ళే అనేక లింక్ రోడ్లు సైతం అధ్వానంగా ఉన్నాయి. మధిర నుండి బయ్యారం వెళ్లే రహదారి, అల్లినగరం వెళ్లే రహదారి ధ్వంసమైంది. బోనకల్ మండలం రావినూతల మీదగా పొద్దుటూరు వెళ్లే రహదారి, తూటికుంట్ల నుండి గొల్లపూడి వెళ్లే రహదారి అనేక సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోవడం లేదు. దీంతో ఆ రహదారిపై ప్రయాణం చేయాలంటే ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మధిర తహసీల్దార్గా ఎవరు రానున్నారు..?



మధిర డిసెంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి తాహసీల్దార్గా పనిచేసిన సైదులు కొనిజర్లకు బదిలీ అయి ముప్పై నాలుగు రోజులు గడుస్తున్నా నేటికీ అధికారులు మధిర నూతన తహశీల్దార్ కేటాయించలేదు. ముగ్గురు తహసీల్దార్లు మధిర పోస్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు ఈ నెల 14 వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఖాళీగా ఉన్న మధిర తహశీల్దార్ పోస్టు భర్తీ చేయటం ఆలస్యం జరిగిందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. త్వరలోనే మధిరకు నూతన తహశీల్దార్ రాబోతున్నట్లు సమాచారం.

## మధిరలో హడలెత్తిస్తున్న కొండముచ్చులు



మధిర డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో రోజురోజుకి భయం తోగత కొంతకాలంగా మధిర రైల్వే స్టేషన్ లో హల్ చల్ చేస్తూ ప్రయాణికుల మీద దాడి చేస్తూ తీవ్రగాయాలతో ఆస్పత్రి పాలవుతున్నారులి. ఇప్పుడు రైల్వే స్టేషన్, బస్సు స్టాండ్ పరిదే కాకుండా ఆర్ వి కాంప్లెక్స్ సెంటర్లో కూడా కొండముచ్చులు దాడి చేయడం 40 మంది పైగా గాయపడ్డారు.జనం ఒంటరిగా నిత్యావసర సరుకులకు,కొరకు అత్యవసర పనులపై బయటకు రాలేని పరిస్థితి మరియు ఇళ్ల మధ్యలో కూడా తిరుగుతూ మహిళల్ని, పిల్లలను భయ భ్రాంతులు గురి చేస్తున్నదికావున తక్షణమే అటవీశాఖ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు దృష్టిసారించి ఆ కొండముచ్చులని బంధించాలని పలువురు పట్టణ వాసులు మధిర పట్టణ కమిషనర్ ను వేడుకుంటున్నారు.పల్లపోతు ప్రసాదరావు మిర్యాల కాశీ విశ్వేశ్వరరావు, కోమటిడి శ్రీనివాసరావు, చారు గుండ్ల నరసింహమూర్తి, రంగా వెంకటేశ్వరరావు, ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహారావు, దేవిశెట్టి రంగారావు, రంగా శ్రీనివాసరావు,దేవి శెట్టి రంగారావు, పల్లపోతు వెంకటేశ్వరావు కనుమూరు రంగా హనుమంతరావు, దాచేపల్లి ముత్యాలు, యర్రా లక్ష్మణ్, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, కురువెళ్ళ కృష్ణ, వనమాసూరి, పుల్ల ఖండం చంద్రశేఖర్, వేముల తిరుపతిరావు, కపిలవాయి జగన్ మోహన్ రావు, గుండెలముత్తయ్య, వంగవీటి రాజశేఖర్, వనమా కిరణ్, డోకుపర్తి సత్యంబాబు, మహంకాళి శ్రీనివాసరావు (శివాని గోల్డ్ షాప్), మహంకాళి రామకృష్ణ తిలక్ ,పబ్బతి రమేష్, దాచేపల్లి రాము, దుపుగుంట్ల లక్ష్మీనారాయణ, వంగవీటి రాజశేఖర్ ఇరుకుళ్ళ సురేష్.

## విద్యార్థుల వద్దకే సర్టిఫికెట్లు




ఎర్రుపాలెం డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి:కలెక్టర్ ఆదేశాలివ్వడంతో అన్ని చోట్లా కదిలిన రెవిన్యూ, సోషల్ వెల్ఫేర్ యంత్రాగం. ప్రత్యేక చొరవ తీసుకొని ముందుకు వెళ్తున్న ఎర్రుపాలెం తహసీల్దార్ డి.జగదీశ్వర ప్రసాద్.

ఎర్రుపాలెం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో గల షెడ్యూల్డ్ క్యాస్ట్ విద్యార్థిని,విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ రిజిస్ట్రేషన్లో భాగంగా కుల ధ్రువీకరణ, ఆదాయ సర్టిఫికెట్లు తీసుకునేందుకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా, పాఠశాల్లో వారి స్టడీ సర్టిఫికేట్ ఆధారంగా పాఠశాల్లోనే ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేవిధంగా తహసీల్దార్ డి.జగదీశ్వర ప్రసాద్ చర్యలు తీసుకుంటున్నారు. ఎర్రుపాలెం మండలంలో గల 54 ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 10వతరగతి వరకు చదువుతున్న షెడ్యూల్డ్ క్యాస్ట్ విద్యార్థులు మొత్తం 584 మంది ఉండగా ఇప్పటివరకు షుమారు 200 పైగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చామని, మిగిలిన విద్యార్థులకు ఆయా గ్రామాలలో గల పాఠశాలలోనే ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మీసేవ,విఆర్ఎ,ఆర్ఐ మొదలగు సిబ్బందిని సమన్వయం చేశామని, ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకునేలా తల్లిదండ్రులు సహకారం అందించాలని ఆయన కోరారు.రెండు మూడు రోజులలో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పలువురికి పరామర్శ



మధిర డిసెంబ 12 ప్రజా పాలన ప్రతినిధి మధిరమున్సిపాలిటీ పరిధిలో5 67 వార్డు పరిధిలో మడుపల్లి లో పర్యటించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తోగరు శ్రీ నాగ వేణు ఇటీవల వివాహం జరగడంతో నూతన వధూవరులను ఆశీర్వదించారుఅనంతరం సంగు కొండ అనారోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించారు అనంతరం బజ్జీల శీను తండ్రి గారు అస్వస్థత ఉండటంతో వారిని పరామర్శించారు పగడాల సంగయ్య గారు ఇటీవల మరణించటంతో వారి దశదినకర్మ హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కనుమూరు వెంకటేశ్వరావు అప్పారావు ఓంకార్ వెంకట రెడ్డి మేడికొండ కిరణ్ టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## చైర్మన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ పై విధ్యార్థులతో అవగాహన ర్యాలీ



మధిర డిసెంబ12 ప్రజాపాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలోస్వచ్ఛ సర్వేక్షణ్ 2022లో భాగంగా మధిర మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మొండితోక లత మరియు కమిషనర్ అంబటి రమాదేవి ఆధ్వర్యంలో ఈ రోజు శ్రీనగర్ కాలనీ నందు శ్రీనిధి డిగ్రీ కళాశాల విధ్యార్థులతో తడి-పొడి చెత్త విభజనపై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త, హెూమ్ కంపోస్టింగ్, హానికరమైన చెత్త వేరుచేయుటలో పౌరుల భాద్యత పై అవగాహన ర్యాలీ నిర్వహించి వారి తో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరు కోవిడ్ వ్యాక్షినేషన్ రెండు డోస్ లు తప్పకుండ వేసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్, కమీషనర్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ భాస్కర్ విధ్యార్థులు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 13 ప్రజాపాలన ప్రతినిది :ఇబ్రహీంపట్నం మండల్ పరిధిలో తులేకలాన్ గ్రామంలోసీసీ రోడ్డు ప్రారంభించారు గ్రామ సర్పంచ్



యాదయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తెలంగాణ గ్రామాలలో పల్లె ప్రకృతి వైకుంఠ గ్రామాలు అండర్ డ్రైనేజీలు రైతు వేదికలు మరెన్నో పథకాలతో ముందుకు తీసుకెళ్తుందని సర్పంచ్ చిలుకల యాదగిరి అన్నరు ఈ విధంగా ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లే విధంగా ఈ రోజు కనిపిస్తుందని తులేకలాన్ గ్రామంలో గ్రామ పంచాయతీ నిధుల నుండి 8,00,000 లక్షల సీసీరోడ్లు ప్రారంభించడం జరిగింది ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ , నాగటి నాగమణి , ఉపసర్పంచ్ బాసాని రాజి రెడ్డి,వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## తుర్కయంజాల్ లో జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి ఒసోమవారం రోజు ఇబ్రహీంపట్నం మండలం నాగన్ పల్లి గ్రామంలో సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించటం జరిగింది. ఇబ్రహీంపట్నం మండలం నాగన్ పల్లి గ్రామంలో సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించటం జరిగింది. అదేవిధంగా ఇంటింటి ప్రచారంలో భాగంగా ఐలయ్య మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో నిరంతరం చేస్తున్న పార్టీ సిపిఎం ప్రజలను ఉద్యమాలవైపు మళ్లీ ఇస్తూ పుణ్యానికి భూమి కావాలంటూ భూమికోసం భుక్తి కోసం ప్రజా సమస్యలపై నిరంతరం పని చేస్తున్న పార్టీ సిపిఎం పార్టీ అని ఐలయ్య అన్నారు ఈ కార్యక్రమంలో తూర్పు విభాగం ఇంచార్జి పంది జగన్ పలువురు గ్రామ నాయకులు ప్రజా సంఘాల కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఈ విశ్వసుందరి పంజాబీ సినిమాల్లో నటించింది !




దాదాపు 21 సంవత్సరాల తర్వాత భారత్‌కు విశ్వసుందరి కిరీటాన్ని తీసుకువచ్చింది హర్నాజ్ కౌర్ సంధు. ప్రస్తుతం ఆమెకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులందరూ శుభాకాంక్షలు చెబుతున్నారు. అసలు హర్నాజ్ కౌర్ సంధు ఎవరు ? ఆమె గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు.. హర్నాజ్ సంధుకు చిన్నతనం నుంచి మోడలింగ్ అంటే బాగా ఇష్టం. ఆ ఆసక్తి కారణంగానే ఆమె నటిగా మారాలని ఎన్నో కలలు కనేది.అయితే, ఆ కలలను సాకారం చేసుకోవడానికి మోడల్ గా మారారు. మోడల్ గా ఎన్నో వేదికలపై మెరిశారు. ఈ క్రమంలోనే అందాల పోటీల్లో పాల్గొని 'లివా మిస్ దివా యూనివర్స్' కిరీటాన్ని దక్కించుకుని.. విశ్వ సుందరి పోటీల్లోకి అడుగుపెట్టి.. 80 దేశాలకు చెందిన అందగత్తెలను వెనక్కి నెట్టి విశ్వ వేదికపై విజయకేతనం ఎగురవేసింది హర్నాజ్. అన్నట్టు పంజాబీలో తెరకెక్కిన పలు సినిమాల్లో కూడా నటించింది.

# నైజాంలో అఖండ వసూళ్ల ప్రభంజనం !

బాలయ్య బాబు అఖండ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద ఇంకా సాలిడ్ కలెక్షన్స్ వస్తూనే ఉన్నాయి. పక్కా మాస్ ఎంటర్‌టైనర్ గా వచ్చిన ఈ సినిమా నైజాంలో సైతం భారీ వసూళ్లను సాధిస్తోంది. తెలుగు ప్రేక్షకులు మంచి సినిమాని ఎప్పుడు ఆదరిస్తారు. ఇక తమ అభిమాన హీరో సినిమా అయితే, ఇంకా గొప్పగా ఆదరిస్తారు. ప్రస్తుతం బాలయ్య బాబు అఖండ సినిమా విషయంలో ఇదే జరిగింది.ఈ కరోనా కాలంలో కొత్త సినిమాలకు జనం థియేటర్స్ కి వస్తారా అని అనుమాం ఉండేది. కానీ, అఖండ సినిమా కోసం థియేటర్ల దగ్గర ఉత్సాహం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దాంతో అఖండ వసూళ్లు%ా% రికార్డులు అంటూ ప్రస్తుతం అభిమానుల్లోనూ, చిత్రపరిశ్రమలోనూ హడావుడి కనిపిస్తుంది.నైజాంలోనూ అఖండ ఘనమైన వసూళ్లను సాధిస్తోంది. నైజాంలో అఖండకు 11%ష్ట్ర% డే షేర్ 90 లక్షలు వచ్చాయి. ఇక మొత్తం 11 రోజులకు గానూ నైజాం అఖండ షేర్ 17.25 కోట్లు. ఈ ఏడాదిలో 11 రోజుల్లో ఈ రేంజ్ లో షేర్ రాబట్టింది ఈ ఒక్క సినిమానే. ఏది ఏమైనా బాలయ్య బాక్సాఫీస్ ను షేక్ చేశాడు.

# మాస్ మహారాజా మాస్ సాంగ్ స్టార్ట్ చేశాడు !

మాస్ మహారాజా రవితేజ రమేష్ వర్మ దర్శకత్వంలో 'ఖిలాడి' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మీనాక్షి చౌదరి, డింపుల్ హయతి నాయికలుగా నటిస్తున్నారు. కాగా ఈ చిత్రం లోని మాస్ సాంగ్ షూట్ ను చిత్రబృందం ఈ రోజు నుంచి స్టార్ట్ చేసింది. అన్నపూర్ణ స్టూడియోలో ఆర్ట్ డైరెక్టర్ గాంధీ నడికుడికర్ వేసిన సెట్ లో రవితేజ, మీనాక్షి చౌదరిల పై ఈ పాటను షూట్ చేస్తున్నారు.ఇక ఈ పాటకు శేఖర్ మాస్టర్ నృత్యరీతుల్ని సమకూర్చుతున్నారు. ఈ నెలాఖరుకు ఈ చిత్రం షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 11న సినిమాను థియేటర్‌లో రిలీజ్ కాబోతుంది. పెన్ స్టూడియోస్, ఏ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో రవితేజ రెండు భిన్న పాత్రల్లో నటిస్తున్నారు. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన రెండు పాటలు ఇప్పటికే విడుదలై ప్రేక్షకాదరణ పొందాయి. కోనేరు సత్య నారాయణ ఈ సినిమాకి నిర్మాత.



# శ్యామ్ సింగరాయ్ ట్రైలర్ రిలీజ్కి అంతా సిద్ధం




టాలీవుడ్ లో ఏ స్టార్ ని కదిలించినా వినిపిస్తున్న మాట పాన్ ఇండియా.. ప్రతీ హీరో ఇప్పుడు ఇదే జపం చేస్తున్నారు. ప్రభాస్ నుంచి తేజ సజ్జ వరకు పాన్ ఇండియా సినిమాలు చేస్తూ బిజీగా వున్నారు. ఈ వరుసలో నేచురల్ స్టార్ నాని కూడా పాన్ ఇండియా మూవీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నాడు.నాని నటిస్తున్న తాజా చిత్రం శ్యామ్ సింగ రాయ్. నాని నుంచి వస్తున్న తొలి పాన్ ఇండియా స్థాయి మూవీ ఇది. టాక్సీ వాలా ఫేమ్ రాహుల్ సంక్రీత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. నిహారిక ఎంటర్టైన్ మెంట్స్ బ్యానర్ పై వెంకట్ బోయిన పల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.హైలీ టాలెంటెడ్ హీరోయిన్స్ సాయి పల్లవి కృతిశెట్టి.. ప్రేమమ్ ఫేమ్ మడోన్నా సెబాస్టియన్ ఇందులో హీరోయిన్ లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ఇటీవల విడుదలై టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిన విషయం తెలిసిందే.ఈ మగళవారం అంటే డిసెంబర్ 14న ఈ చిత్ర ట్రైలర్ ని చిత్ర బృందం వరంగల్లో నిర్వహించనున్న రాయల్ ఈవెంట్లో విడుదల చేస్తోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ సిద్ధం అయ్యాయి. భారీ స్థాయిలో జరగనున్న ఈ ఈవెంట్లో చిత్ర బృందం అంతా పాల్గొనబోతోంది. ఇటీవల విడుదల చేసిన టీజర్ లో కోల్ కతా నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని రెండు జన్మల నేపథ్యంలో కథ నడుస్తుందని ఓ పాత్ర కోల్కతాలో దేవదాసీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఫైట్ చేస్తాడని క్లారిటీ వచ్చేసింది.దీంతో ఈ సినిమాపై సహజంగానే అంచనాలు పెరిగిపోయాయి. టీజర్ లోనే కథని కొంత వరకు రివీల్ చేసిన మేకర్స్ ట్రైలర్ లో ఎలాంటి ట్విస్ట్ లని ప్లాన్ చేశారా? అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.సత్యదేవ్ జంగా కథ అందించిన ఈ చిత్రంలో రాహుల్ రవీంద్రన్ మురళీ శర్మ జిష్షు సేన్ గుప్తా లాలీ సామ్సన్ మనీష్ వాద్వా బారున్ చందా అభినవ్ గోమఠం కీలక పాత్రల్లో నటిస్తున్నారు.మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్న ఈమూవీ ఈ నెల 24న వరల్డ్ వైడ్గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టించాలన్న నేచురల్ స్టార్ నాని కల ఎంత వరకు నెరవేరుతుందో తెలియాలంటే ఈ నెల 24 వరకు వేచి చూడాల్సిందే.

# ప్రభాస్ తర్వాత నాగార్జున..!

టాలీవుడ్ కింగ్ నాగార్జున బిగ్ బాస్ సీజన్ 5 స్టేజ్ మీద గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ను ప్రమోట్ చేశారు. ఆది వారం ఎపిసోడ్ లో ఎంపీ సంతోష్ సందడి చేశారు. ఆయన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ను గురించి వివరించారు. ఆ సందర్భంగా నాగార్జున స్పందిస్తూ తాను అడవిని దత్తత తీసుకోవచ్చా అంటూ అడిగాడు.ఆ సమయంలో తాను వెయ్యి ఎకరాల అడవిని దత్తత తీసుకుంటాను అంటూ ప్రకటించాడు. ఆ నిర్ణయంతో అంతా కూడా నాగర్జునను అభినందిస్తున్నారు. ఈ సమయంలో అడవుల పెంపకం చాలా అవసరం. గ్లోబల్ వార్మింగ్ తో పాటు ఎన్నో రకాల నష్టాలు కష్టాలు ఉన్న నేపథ్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం మంచిదంటూ ప్రతి ఒక్కరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.రెండు మూడు చెట్లు పెట్టడమే చాలా మంచి పని.. అలాంటిది నాగార్జున వెయ్యి ఎకరాల్లో అడవిని దత్తత తీసుకోవడం అంటే మామూలు విషయం కాదు. ఆయన గొప్ప మనసున్న వ్యక్తి అంటూ అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభాస్ ఇప్పటికే అడవిని దత్తత తీసుకున్న విషయం తెల్సిందే.ఎంపీ సంతోష్ ఆధ్వర్యంలో ప్రభాస్ అడవిని దత్తత తీసుకుని ఇప్పటికే ఆ అడవికి కావాల్సిన నిధులను కూడా ఇవ్వడం జరిగిందట. ప్రభాస్ తర్వాత టాలీవుడ్ నుండి నాగార్జున కూడా అడవిని దత్తత తీసుకోవడం మంచి పరిణామం. ముందు ముందు మరింత మంది తెలుగు హీరోలు సెలబ్రెటీలు కూడా ఇలా అడవిని దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలంటూ అభిమానులు కోరుకుంటున్నారు.




నాగార్జున బిగ్ బాస్ సీజన్ 5 ను వచ్చే వారంతో ముగించబోతున్నాడు. ఒక వైపు బిగ్ బాస్ చేస్తూనే మరో వైపు నాగార్జున బంగార్రాజు సినిమా చిత్రీకరణ లో పాల్గొంటున్నారు. మరో వైపు ఘోస్ట్ సినిమా లో కూడా నాగార్జున నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ రెండు సినిమా లు కూడా బ్యాక్ టు బ్యాక్ కొద్ది తేడాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.భారీ అంచనాలున్న కింగ్ నాగార్జున బంగార్రాజు సినిమా ను సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది. నాగ చైతన్య మరియు నాగార్జునలు ఇద్దరు కూడా బంగార్రాజులుగానే కనిపించబోతున్నారు. ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి ఈ సినిమా లో కీలక పాత్రలో కనిపించబోతుంది.

# వెంకీ మామ రాయల్ ఎంట్రీ అదిరింది




విక్టరీ వెంకటేష్ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కలిసి నటిస్తున్న చిత్రం ఎఫ్ 3. అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ మూవీ ఎఫ్ 2 కు కొనసాగింపుగా రూపొందుతోంది. గత చిత్రానికి మించిన ట్రిపుల్ ఎంటర్టైన్మెంట్ తో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనుంది. దీంతో ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ తో పాటు ఇతర భాషలకు చెందిన స్టార్స్ కూడా ఈ మూవీ ఫలితంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారట. ఈ రోలర్ కోస్టర్ ఫన్ రైడ్ ని ప్రామిసింగ్ చిత్రాల నిర్మాత దిల్ రాజు ఆయన సోదరుడు శిరీష్ తో కలిసి నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇందుకు సంధించిన ఏర్పాట్లు కూడా చకచకా జరిగిపోతున్నాయి. ఇదిలా వుంటే సోమవారం విక్టరీ వెంకటేష్ వెంకీ మామ బర్త్ డే సందర్భంగా చిత్ర బృందం ప్రత్యేకంగా ఆయనకు విషెష్ ని అందిజేస్తూ గ్లింప్స్ ని విడుదల చేసింది. అంతే కాకుండా ఓ కొత్త పోస్టర్ని కూడా రిలీజ్ చేశారు. ఈ బర్త్ డే గ్లింప్స్ లో విక్టరీ వెంకటేష్ చార్మినార్ ముందు ప్రత్యేకంగా ఏర్పాటే చేసిన ఎడ్ పై రాయల్ లుక్ లో కనిపిస్తున్న తీరు ప్రేక్షకుల్నిఆకట్టుకుంటోంది.రైట్ హ్యాండ్ లో టూ థైజెండ్ నోట్స్ని విసనకర్రలా ఊపుకుంటూ రాయల్ లుక్లో యువ దర్జాగా వెంకీ కనిపిస్తున్న తీరు సినిమా కాన్సెప్ట్ ని తెలియజేస్తోంది. చార్మినార్ నావాబ్ లా వెంకీ మేకోవర్ లుక్ కనిపిస్తోంది. వెంకీ క్యారెక్టర్ని పరిచయం చేసే సందర్భంలో వచ్చే పాటకు ముందు లీడ్లా ఈ వీడియో ని చిత్రీకరించనట్టుగా కనిపిస్తోంది. వెంకీ చుట్టు వున్న జనం డిఫరెండ్ కాస్ట్యూమ్స్ ని ధరించి నవాబ్ ముందు ఆడే జనంలా కనిపిస్తున్నారు. దీంతో సినిమా ఓ రేంజ్లో ఆడియన్స్ని ఎంటర్టైన్ చేయడం గ్యారంటీగా కనిపిస్తోంది.గ్లింప్స్ లో వెంకీ మామ లుక్ కొత్తగా వుండటంతో అంతా ఫన్ ఎఫ్ 2కి మించి వుండేలా కనిపిస్తోందంటున్నారు. ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ సునీల్సొనాల్ చౌహాన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమన్నా మెహ్రీన్ హీరోయిన్లు కనిపించనున్న విషయం తెలిసిందే. బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన ఎఫ్ 2 ని మించిన వినోదంతో రూపొందుతున్న ఈ మూవీ ఫిబ్రవరిలో బాక్సాఫీస్ వద్ద వరల్డ్ వైడ్గా సంచనాలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోందని అప్పుడే ట్రేడ్ వర్గాలు జ్యోష్యం చెబుతుండటం విశేషం.

# ఫిబ్రవరిలో రానున్న 'గుర్తుందా శీతాకాలం' !



టాలీవుడ్ యంగ్ హీరో సత్యదేవ్, మిల్కీ బ్యూటీ తమన్నా జంటగా నాగ శేఖర్ తెరకెక్కిస్తున్న సినిమా 'గుర్తుందా శీతాకాలం'. కాగా తాజాగా ఈ సినిమా రిలీజ్ విషయంలో మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఫిబ్రవరిలో ఈ సినిమా థియేటర్స్ లో రిలీజ్ కాబోతుంది అని చిత్రబృందం నుంచి అధికారికంగా ఒక పోస్టర్ ను రిలీజ్ చేసింది.ప్రతీ ఒక్కరు తమ జీవితంలో సెటిల్ అయిన తర్వాత కొన్ని విషయాల్ని ఎప్పటికీ మరిచిపోరు. ముఖ్యంగా టీనేజ్, కాలేజ్ ఆ తర్వాత వచ్చే యూత్ లైఫ్‌లో జరిగే సంఘటనలు జీవితాంతం గుర్తుకు వస్తూనే ఉంటాయి. ఇలాంటి ఆహ్లాదకరమైన సంఘటణలు ప్రేక్షకులకి గుర్తు చేసే ఉద్దేశంతో నాగశేఖర్ మూవీస్ బ్యానర్ మీద నాగశేఖర్ భావనరవి, ఎమ్ ఎస్ రెడ్డి, చినబాబు గారు సంయుక్తంగా నిర్మిస్తున్న సినిమా గుర్తుందా శీతాకాలం.సత్యదేవ్, తమన్నాలతో పాటు మేఘా ఆకాష్, కావ్యశెట్టి తదితరులు ఈ సినిమాలో నటిస్తున్నారు. దాంతో ఈ సినిమాపై ఆసక్తి కూడా బాగానే పెరిగిపోయింది. కన్నడలో విడుదలై సూపర్ హిట్ అయిన లవ్ మాక్ టేల్ ఆధారంగా గుర్తుందా శీతాకాలం చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989